## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاذۡکُرۡ رَّبَّکَ فِیۡ نَفۡسِکَ تَضَرُّعًا وَّخِیۡفَۃً وَّدُوۡنَ الۡجَہۡرِ مِنَ الۡقَوۡلِ بِالۡغُدُوِّ وَالۡاٰصَالِ وَلَا تَکُنۡ مِّنَ الۡغٰفِلِیۡنَ (اعراف:206)

**అనువాదం:** నీవు నీ ప్రభువును నీ మనస్సులో ఒకప్పుడు విలపించుచు, ఒకప్పుడు భయపడుచూ, పెద్దగా కాకుండ ఉదయములు, సాయంత్రముల సమయమున స్మరించుచుండుము. అశ్రద్ధపడువారిలోని వాడవు కాకుము. **(ఆరాఫ్: 206).**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **8**

సంచిక : **03**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**19 జనవరి 2023 క్రీ, శ. 26 జమాదిఉస్సాని 1444 హి,ఖ. 19 సులహ్ 1402 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

నమాజ్‌ను మించిన జపములేదు. ఎందుకంటే... దీనిలో దైవస్తుతులు, క్షమాపణ ఉన్నాయి. నమాజ్ దూరూద్‌షరీఫ్ మరియు సమస్తజపముల, స్మరణల కలయిక. దీనితోనే అన్నిరకాల ఆపదలు, దు:ఖాలు దూరమై, కష్టాలు తీరుతాయి.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

నమాజ్‌ను మించిన జపములేదు. ఎందుకంటే... దీనిలో దైవస్తుతులు, క్షమాపణ ఉన్నాయి. నమాజ్ దూరూద్‌షరీఫ్ మరియు సమస్తజపముల, స్మరణల కలయిక. దీనితోనే అన్నిరకాల ఆపదలు, దు:ఖాలు దూరమై, కష్టాలు తీరుతాయి. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)గారికి ఏదైనా బాధ కలిగితే వెంటనే, వారు నమాజ్ కొరకు నిలబడేవారు. అందు చేతనే అల్లాహ్ తఅలా ఇలా తెల్పినారు;- "అలా బిజిక్‌రిల్లాహి తత్‌మిన్నుల్ ఖులూబ్" అనగా;-మనశ్శాంతి మరియు ఆత్మ సంతృప్తి కొరకు నమాజ్‌ను మించిన మార్గం లేదు. నా దృష్టిలో నమాజ్ జపములన్నీటిలో అత్యుత్తమమైన జపము. నమాజ్‌ను అత్యంత భక్తి, శ్రద్ధలతో స్థాపంచాలి. (నమాజ్)లోని సాధారణ దుఆల తర్వాత మీ కొరకు"మీ భాలోనే దుఆలు చెయ్యండి. దీనితోనే మనశ్శాంతి లభించి అల్లాహ్ కోరితే సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. అల్లాహ్‌ను జ్ఞాపకం చేసుకునేమార్గం నమాజ్. అందు వల్లనే "వ అఖి మిస్సలాత లిజిక్‌రీ" (సూరహ్ తాహా: 15) అని తెల్పినాడు.

నమాజ్ ద్వారా ఆకాశమే మానవుని ముందు తలవంచుతుంది. నమాజ్ హక్కును నెరవేర్చేవారు'నేను మరణించాను, నా ఆత్మ కరిపోయి దైవ(అల్లాహ్) ఆస్థానంలో పడింది' అని భావిస్తారు... ఈ భావనతో నమాజ్ స్థాపంచబడుతున్న ఇల్లు ఎప్పటికీ నాశనం కాదు. పవిత్ర హదీసుల్లో ఇలా ఉంది:- ఈ నమాజ్ హ॥ నూహ్ (అ) కాలంలో ఉండి ఉంటే..ఆ జాతి ఎప్పటికీ నాశనమయ్యేది కాదు. మానవునిపై హజ్ షరతులతో కూడుకుని ఉంది. రోజాహ్ కూడా షరతులతోనే కూడుకుని ఉంది. జకాత్ సైతం షరతులతోనే కూడుకుని ఉంది, కానీ నమాజ్ కొరకు ఏ షరతులు విధించబడలేదు. అవి సంవత్సరానికి ఒక్కోసారే విధిగా చేయబడ్డాయి, గానీ నమాజ్ రోజుకు అయిదు సార్లు స్థాపంచమనే ఆజ్ఞ కలదు. కావున నమాజ్‌లో స్వచ్ఛత లేకపోతే, దానితో చేకూరవల్సిన శుభాలు చేకూరవు. ఆ బైఅత్ కూడా ఎలాంటి లాభాన్ని చేకూర్చదు. (మల్ఫూజాత్, సంపుటి-6, పుట-421,422, 1985 ఎడిషన్ ప్రచురణ; ఇంగ్లాండ్)

**ముసల్మానులు సామూహిక నమాజ్ యొక్క అవసరాన్ని మర్చి పోవడమే ..ముసల్మానుల్లో విభేదాలు మరియు భేధాభిప్రాయాలు రావడానికి ప్రధాన కారణము.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సానీ(రెండవ) రజిఅల్లాహుతఅలా అన్‌హు ఇలా తెల్పినారు:- "ముసల్మానులు సామూహిక నమాజ్ యొక్క అవసరాన్ని మర్చి పోవడమే ..ముసల్మానుల్లో విభేదాలు మరియు భేధాభిప్రాయాలు రావడానికి ప్రధాన కారణము. ఈ ఆరాధనలో అల్లాహ్ తఅలా అనేక వ్యక్తిగత, జాతీయ శుభాలను ఏర్పాటు చేసినాడు. కానీ దురదృష్టవశాత్తు ముసల్మానులు వాటిని మర్చిపోయి నారు. అయితే ఖుర్ఆన్ కరీమ్ నమాజ్ గురించి ఎక్కడ ఆజ్ఞాపించినా, సామూహిక నమాజ్ స్థాపించమనే ఆజ్ఞాపించినాడు తప్ప కేవలం నమాజ్ మాత్రమే చేయమని ఎక్కడ ఆజ్ఞాపించలేదు. దీంతో 'సామూహిక నమాజ్ ధర్మ ముఖ్య సిద్ధాంతం' అని తెలుస్తుంది. అంతేగాదు, ఖుర్ఆన్ కరీం ఆయతును గమనిస్తే, నమాజ్‌కు సంబంధించి ఎక్కడ ఆజ్ఞాపంచినా సామూహిక నమాజ్ స్థాపించమని ఆజ్ఞాపించటంతోనే, కేవలం సామూహిక నమాజ్ మాత్రమే నమాజ్ అవుతుందని, ఏదైనా భరించలేనంత సమస్యఉంటే తప్ప సామూహిక నమాజ్‌ను వదిలి పెట్టరాదని తెలుస్తుంది. ఆనారోగ్యంగా ఉన్నవారు లేదా వేరేఊరికి వెళ్ళినవారు లేదా మర్చిపోతే . లేదా ఆ ఊళ్ళో ముస్లింలు ఎవరు లేకపోతే తప్ప, మరేదైనా కారణం చేతనైనా సామూహిక నమాజ్‌ను వదిలిపెట్టుట, నమాజ్‌ను వదిలిన దాంతో సమానము. అప్పుడు ఆ నమాజ్ వదిలి పెట్టినట్లే భావించబడుతుంది'' (తఫ్సీర్ కబీర్, సంపుటి-1, పుట-105, ఇంగ్లాండు) "అల్లాహ్ తఅలా ఖుర్ఆన్ కరీమ్‌లో దైవదూతల గురించి ఇలా తెల్పినాడు; -"వయస్తఫ్‌ఫిరూనలిల్లజీన ఆమనూ" అనగా॥ నిత్యం వారు క్షమాభిక్ష యాచనలోనే ఉంటారు....దైవ దూతలకు నిద్ర అనేది ఉండదు కనుక, వారు విశ్వాసుల కొరకు రాత్రింభవళ్ళు క్షమాభిక్ష కోరుకుంటారు....కావున ఏతప్పు చేయని దైవదూతలు వాని కొరకు క్షమాభిక్ష కోరుతున్నప్పుడు ..పాశ్చాత్తాపపడి, క్షమాభిక్ష కోరుకుని దైవదాస్యం చేయవలసిన భాధ్యత ఉన్నవారు వాటిని చేయుకపోవటం ఆశ్చర్యకరమైన విషయము. అల్లాహ్ ఎవరి గురించైతే, అవి అల్లాహ్‌కు అవిధేయత చూపవు అన్నాడో అవి రాత్రింభవళ్ళు, పగలు,రాత్రి మరియు రాత్రి మొదటి భాగంలో, చివరి భాగంలోనూ మానవుని కొరకు క్షమాభిక్ష కోరుతుంటే, విధిగా చేయబడిన వాడు మాత్రం నిశ్శబ్దంగా ఎలా ఉండగలడు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2320) హజ్రత్ అనస్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఏ ముసల్మానుడైనా మొక్కలు నాటినా లేక వ్యవసాయం చేసిన ఒకవేళ ఆ పంటలను లేదా ఫలములను పక్షులు గాని, మనుషులు గాని, ఎలుకలు గాని తిన్నచో అది (వృక్షము లేదా పంటలు) అతని కొరకు పుణ్యఫలమును చేకూర్చునదిగా నిలుస్తుంది.

(2322)హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరైతే కుక్కను పెంచుకుంటారో ప్రతి రోజు ఒక దోసకాయంత వారి పుణ్యఫలమును తగ్గించబడును. కాని పంటలు లేదా జంతువుల కాపలా కోసం పెంచుకున్నచో ఏమికాదు.

(2323) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరైతే పంటలకు ప్రయోజనాన్ని కల్గించని మరియు మేకలకు కాపలా ఉండని కుక్కను పెంచుకుంటారో వారి పుణ్యఫలముల నుండి ప్రతిరోజు ఒక దోసకాయంత పుణ్యము తగ్గించబడుతుంది. **(బుఖారి కితాబుల్ హరసు వల్ ముజారిఅతు సంపుటి 3, ప్రచురణ 2008).**

ఈ సంచికలో ...........


1) 25 నవంబర్ 2022 నాటి జుమా ప్రసంగం .......... 2 వ పేజిలో.

2) 02 డిసంబర్ 2022 నాటి జుమా ప్రసంగం ...........9 పేజిలో .

3) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర (మానవ విలువల కోణంలో) .....16వ పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి జీవిత ఘట్టాల పరంపర వివిధ కోణాలలో కొనసాగుచున్నది. ఈ క్రమంలోనే వారి మానవ సేవా కార్యక్రమాలు, ఆకలిదప్పికలతో ఉన్నవారికి అన్నపానియాల ఏర్పాటు చేయడం వంటి వాటిని గూర్చి కథనాలు గలవు. ఇస్లాం స్వీకరించుటకు ముందు నుండే హజ్రత్ అబూబకర్ రజి ఖురైష్‌లలో గొప్పవారిగా పరిగణించబడే వారు. ప్రజలకు ఏ కష్టాలు ఏదురైనా వారు వారి రజి నుండి సహాయంను పొందేవారు. మక్కాలో వారు చాలా అధికముగా ఆతిథ్యం చేసేవారు. పెద్ద ఎత్తున విందులు చేసేవారు.

అతిథులకు భోజనాన్ని వడ్డించారు. అతిథులు తింటూ ఉన్నారు. అయినా కూడ వారు మాత్రం భోజనం మాత్రం అంతకు ముందు ఉన్నంతగానే ఒక విధముగా చెప్పదలచినచో అంతకు ఎక్కువగానే మిగిలిపోయింది. అందరు కడుపు నిండా తిన్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఆ దృశ్యాన్ని చూశారు. అనగా భోజనం ఎంత ఉండనో అంతే ఉన్నది. ఒకవిధముగా చూసినచో అంతకు ఎక్కువగానే ఉన్నది.

మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు గారు ఈ విధముగా తెల్పుచున్నారు. ఈ విషయం ప్రవక్తలకే కేటాయించలేదు. వారు కాకుండా అన్ని సమయాలలోను ఇలాంటి ప్రజలు జన్మిస్తూనే ఉంటారు. వారు చేసిన పని అన్యులు చేయలేక పోతారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 25 నవంబర్ 2022, (25 నబువ్వత్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి జీవిత ఘట్టాల పరంపర వివిధ కోణాలలో కొనసాగుచున్నది. ఈ క్రమంలోనే వారి మానవ సేవా కార్యక్రమాలు, ఆకలిదప్పికలతో ఉన్నవారికి అన్నపానియాల ఏర్పాటు చేయడం వంటి వాటిని గూర్చి కథనాలు గలవు. ఇస్లాం స్వీకరించుటకు ముందు నుండే హజ్రత్ అబూబకర్ రజి ఖురైష్‌లలో గొప్పవారిగా పరిగణించబడే వారు. ప్రజలకు ఏ కష్టాలు ఏదురైనా వారు వారి రజి నుండి సహాయంను పొందేవారు. మక్కాలో వారు చాలా అధికముగా ఆతిథ్యం చేసేవారు. పెద్ద ఎత్తున విందులు చేసేవారు. (సీరతుల్ హల్బియా సంపుటి 1, పుట 390, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మూర్ఖత్వపు కాలంలో కూడ హజ్రత్ అబూబకర్ రజి ఖురైష్ నాయకులలో, సంపన్నులలో, గౌరనీయులలో ఒకరిగా పరిగణించడేవారు.

హజ్రత్ అబూబకర్ రజిను ఆ కాలంలోనే ఖురైష్‌లలోనే అత్యంత పుణ్యాత్ములుగా లేక్కించేవారు. సుసంపన్నులలో పరిగణించేవారు. ప్రజలు వారి అవసరాల కోసం, సమస్యల పరిష్కారం కోసం వారిని సంప్రదించేవారు. మక్కాలో ఆతిథ్యం మరియు అన్నదాన కార్యక్రాలలో వారు రజి ఒక ప్రత్యేక గుర్తింపును సాందించినారు. (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారశైలి రచయిత ముహమ్మద్ సేలాబి, అనువాదం. పుట 52-54, దారే ఇబ్నే కసీర్ బెహ్‌రూత్ 2003)

మరల ఇలా లిఖించబడింది. హజ్రత్ అబూబకర్ రజి పేదవారిపై, ఆపన్న హస్తులపై చాలా ఎక్కువ కనికరంను చూపేవారు. చలికాలంలో గొంగళ్ళను కొనుగోలు చేసి వాటిని పేదలకు పంచిపెట్టేవారు. (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి తీర్మాణాలు, పుట 378, ముష్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి ఒక సంవత్సరం వెచ్చదనాన్ని ఇచ్చే ఉన్ని దుప్పట్లను కొనుగోలు చేశారు. అనగా గొంగళ్ళను వీటిని గ్రామీణ ప్రాంతాల నుండి కొనుగోలు చేసేవారు. వాటిని చలి కాలంలో మదీనాలో ఉన్నటువంటి వితంతువులకు పంచిపెట్టేవారు. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 3, భాగం 5, పుట 245, కితాబుల్ ఖిలాఫత్, హదీస్ 14076, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)

మరొక కథములో ఈ విధముగా గలదు. ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టక ముందు నుండే వారు ఒక అనాథల యొక్క మేక పాలను పితికి ఇచ్చేవారు. వారు రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత ఆ అనాథలలో ఒక బాలిక వారితో ఇక నుండి మీరు మా మేకల పాలను పితకడానికి రారుకదా? అని అడిగింది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అలా కాదు, నా ప్రాణాల ప్రమాణం! నేను తప్పకుండా మీ మేకల పాలను పితుకుటకు వస్తాను, నేను ఏ బాధ్యతనైతే చేపట్టబడినానో ఆ బాధ్యత నన్ను ఈ పని చేయుటకు ఆటంకం కాదని నేను భావిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. ఆ విధముగా వారు రజి యధావిధిగా వారి మేకల పాలు పితుకుటకు వెళ్ళేవారు. ఆ పై ఆ బాలికలు ఎప్పుడు తమ మేకలను తీసుకొని వచ్చిన కూడ వారు రజి ప్రేమతో ఆ బాలికలను పాల నురుగు వచ్చేటట్లు పితకవలెనా? నురుగు రాకుండా పితుక వలెనా? అని అడిగేవారు. ఒకవేళ వారు నురుగు కావలెను అని అడిగినచో వారు రజి పాత్రను దూరంగా పెట్టి పాలను పితికివారు. అలా ఎక్కువ నురుగు వచ్చేది. ఒకవేళ వారు నురుగు అవసరం లేదని అడిగినచో పాత్రను పాల పొదుగు దగ్గరగా పెట్టి పాలను పితికేవారు. అందువలన నురుగు వచ్చేది కాదు. అలా వారు 6 నెలల వరకు నిరంతరంగా ఈ సేవ చేశారు. అనగా ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత 6 నెలల వరకు. ఆ తరువాత వారు మదీనాలో నివాసం ఉండడం ప్రారంభించారు.

హజ్రత్ అబూబకర్ రజికు రెండు ఇళ్ళు ఉండేవి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో ఒక ఇళ్ళు మదీనా బయట ఉండేది. కావున వారు అక్కడే ఉండేవారు. కాని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి రజి మస్జిదే నబ్వీ సమీపంలో, తమ ఇళ్ళ సముధాయాల మధ్య కొంత స్థలం ఇవ్వగా వారు అక్కడ ఒక ఇంటిని నిర్మించుకున్నారు. ఈ ఇళ్ళు గాకుండా మరొక ఇళ్ళు ఉండేది. మదీనాలోనే రెండు ఇళ్ళు ఉండేవి. కాని వీరు రజి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఎక్కువ శాతం మదీనా బయట గ్రామీణా ప్రాంతంలో ఉన్నటువంటి ఇంటిలోనే ఎక్కువగా ఉండేవారు. ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత వారు మదీనాలోని ఇంటిలోకి మకాం మార్చినారు. అప్పటి వరకు వారు మదీనాలోకి రాలేదు. మదీనా బయటే ఉండి నిరంతరం ఆ అనాథలకు సేవలందిస్తూ ఉండేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 138-139, అబూబకర్ సిద్దీఖ్ వ మిన్ బనీ తైమీమ్ బిన్ మర్రతు బిన్ కఅబ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు మదీనా చివరిలో ఉన్నటువంటి ఒక అంధ వృద్ధురాలికి సేవలు చేసేవారు. వారు రజి ఆమే కోసం మంచినీళ్ళు తీసుకవచ్చేవారు, ఆమే ఇంటి పనులు చేసేవారు. ఒకసారి వారు రజి ఆమే ఇంటికి వెళ్ళగా అప్పటికే ఎవరో వ్యక్తి వచ్చి ఆమే ఇంటి పనులు చేసి వెళ్ళిపోయారని తెలిసింది. అందుకని వారు రజి మరుసటి రోజు ఆ వృద్ధురాలి ఇంటికి ఇంకా త్వరగా వెళ్ళారు. అనగా ఆ రెండవ వ్యక్తి రావడానికి ముందు. హజ్రత్ ఉమర్ రజి అక్కడే దాక్కొని చూస్తున్నారు. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజి ఆ వృద్ధురాలి ఇంటికి వచ్చి పనులు చేయసాగారు. అప్పటికి హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగానే

ఉన్నారు.

ఆ దృష్యాన్ని చూసి హ॥జ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! వీరు వారే రజి అవుతారు. (తారీఖుల్ ఖులఫాఅ జాలొద్దీన్ సుయూథి, హాలాత్ అబూబకర్ సిద్దీఖ్ రజి, పుట 64 ప్రచురణ బెహ్రూత్ ఎడిషన్ 1999) అనగా ఈ సత్కార్యములో నా కంటే ముందు వారు రజి మాత్రమే ఉంటారు అని అర్థం.

మరొక కథనమును మూసా బిన్ ఇస్మాయీల్ ఇలా ఉల్లేఖించారు. ముఅతమిర్ తన తండ్రితో ఇలా తెలిపారు. అబూ ఉస్మాన్ మాతో ఇలా అన్నారు. హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ బకర్ రజియల్లాహ్ తాలా అన్‌హుమా వారికి ఈ విషయాన్ని తెలిపారు. సుఫ్ఫా వారు సహాయం కోసం ఎదురు చేసేవారు. ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరి వద్దనైతే ఇద్దరు వ్యక్తులకు సరిపడ భోజనం ఉన్నదో వారు మూడవ వ్యక్తిని తీసుకపోగలరు. ఎవరి వద్ద నలుగురికి సరిపడి భోజనం ఉన్నదో వారు 5వ వ్యక్తిని లేదా 6వ వ్యక్తిని తీసుక పోగలరు. ఇలాంటి పదాలే. అనగా అక్కడ కూర్చొని ఉన్నటు వంటి పేదవారిని మీరు మీ ఇళ్ళకు తీసుకవెళ్ళి వారికి భోజన ఏర్పాట్లు చేయండి అని అర్థం. హ॥జ్రత్ అబూబకర్ రజి ముగ్గురు వ్యక్తులను తీసుకొని వచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 10 మందిని తీసుకొని వెళ్ళారు. అప్పటికే ఇంట్లో అబూబకర్ రజితో పాటు మరో ముగ్గురు వ్యక్తులున్నారు. హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ ఇలా తెలిపారు. నేను మరియు మా తల్లిగారు, మా తండ్రిగారు. కథకుడు మరల ఇలా ఉల్లేఖించారు. అబ్దుర్రహ్మాన్ గారు నా భార్య ఉన్నది లేదా నాకు మరియు నా తండ్రి సేవ చేయునట్టి సేవకుడు ఉన్నాడు అని అన్నాడో లేదో నాకు సరిగా గుర్తుకు లేదు. మొత్తానికి హ॥జ్రత్ అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఇంటిలోనే సాయంత్రం భోజనం చేసి అక్కడే ఉండిపోయారు. ఆ తరువాత ఇషా నమాజ్ చదువి ఇంటికి వచ్చారు. అతిథులను ఇంటికి తీసుకవెళ్ళారు. కాని ఆ॥ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దనే నిలబడి యున్నారు. అక్కడే భోజనం చేశారు, ఆ తరువాత తిరిగి వచ్చారు. మరల ఇలా తెలిపారు. అక్కడ వారు ఎంతగా ఉండిపోయారనగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి సాయంత్రం భోజనం చేశారు. ఆ తరువాత అల్లాహ్ అభిష్టం మేరకు చాలా రాత్రి వరకు అక్కడే ఉండిపోయారు. వారి రజి శ్రీమతి వారితో ఏ పని వలన మీరు ఇంత వరకు మీ అతిథులు లేదా అతిథుని నుండి దూరంగా ఉన్నారు?. అనగా మీరు ఎందుకు ఇంత ఆలస్యంచేశారు? అని అర్థం. అందుకు హ॥జ్రత్ అబూబకర్ రజి నీవు వారికి ఇప్పటి వరకు భోజనం వడ్డించలేదా? అని అడిగారు. అప్పుడు వారిలా సమాధానం ఇచ్చారు. వారు మీరు వచ్చేవరకు భోజనం చేయమని కూర్చున్నారు. హ॥జ్రత్ అబూబకర్ రజి వచ్చేవరకు మేము భోజనం చేయమని అతిథులు అన్నారు. వారు అతిథులకు భోజనాన్ని వడ్డించుటకు సిద్ధమైనారు. వారి రజి శ్రీమతి ఇలా అన్నది: నేను భోజనాన్ని వడ్డించుటకు సిద్ధమైనాను. కాని అతిథులు మాత్రం వారి వడ్డనను స్వీకరించలేదు. హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి ఇలా అన్నారు. నేను వెళ్ళి దాక్కున్నాను. నేను ఎందుకు దాక్కున్నాను అనగా అతిథులకు నీవైన ఎందుకు భోజనం వడ్డించలేదు అని హ॥జ్రత్ అబూబకర్ రజి ఎక్కడ నన్ను మందలిస్తారో అని భయపడ్డాను. అయినా కూడ హ॥జ్రత్ అబూబకర్ రజి నన్ను ఇలా మందిలించారు. ఓ మూర్ఖుడా! వారు రజి నన్ను ఓ బద్ధకస్థుడా! అని కూడ మందలించారు. వారి కుమారుడు అబ్దుర్రహ్మాన్ గారు ఇలా అన్నారు. హ॥జ్రత్ అబూబకర్ రజి అతిథులను రండి భోజనం చేయండి అని పిలిచారు. ఆపై స్వయముగా వారే నేను అన్నం తినను అని ప్రమాణం చేశారు. హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి ఇలా తెలిపారు. అల్లాహ్ ప్రమాణం! మేము పళ్ళెములో నుండి ఒక ముద్దను తీసుకోగా అంతకు రెట్టింపు భోజనం పళ్ళెములో సమృద్ధి అయ్యేది. వారు తృప్తిగా భోజనం చేశారు. కాని భోజనం మాత్రం అంతకు ముందు ఉన్న దానికంటే ఎక్కువగానే మిగిలి పోయింది.

అతిథులకు భోజనాన్ని వడ్డించారు. అతిథులు తింటూ ఉన్నారు. అయినా కూడ వారు మాత్రం భోజనం మాత్రం అంతకు ముందు ఉన్నంతగానే ఒక విధముగా చెప్పదలచినచో అంతకు ఎక్కువగానే మిగిలిపోయింది. అందరు కడుపు నిండా తిన్నారు. హ॥జ్రత్ అబూబకర్ రజి ఆ దృశ్యాన్ని చూశారు. అనగా భోజనం ఎంత ఉండనో అంతే ఉన్నది. ఒకవిధముగా చూసినచో అంతకు ఎక్కువగానే ఉన్నది. అప్పుడు వారు రజి వారి శ్రీమతితో ఓ ఫిరాస్ యొక్క సోదరి! ఇక్కడెం జరుగుతుంది. వారి రజి శ్రీమతి అందుకు ఇలా సమాధానం ఇచ్చింది. నా కన్నుల చల్లదనపు ప్రమాణం! అంతకు ముందు ఉన్న భోజనం ప్రకారం చూసినచో దానికన్న మూడు రెట్టు అధికముగా ఉన్నది. అనగా భోజనం అంతగా సమృద్ధి చెందినది. హ॥జ్రత్ అబూబకర్ రజి కూడ అందులో నుండి భుజించారు. ఆపై ఇలా అన్నారు. అది దెయ్యపు పని అనగా దాని ప్రభావం వలనే నేను అన్నం తినను అని ప్రమాణం చేశాను. ముందు భోజనం చేయ్యను అని అన్నారు. నేను తినను అని ప్రమాణం చేశారు. కాని భోజనం సమృద్ధి చెందిన దృశ్యాన్ని చూసి నాతో షైతాన్ ప్రమాణం చేయించింది. వాస్తవానికి ఇది శుభప్రదమైన భోజనం, అందుకే నేను కూడ ఇందులో నుండి తింటాను అని అన్నారు. ఆ తరువాత అందులో నుండి హ॥జ్రత్ అబూబకర్ రజి ఒక ముద్దను తీసుకొని తిన్నారు. ఆ తరువాత ఆ భోజనాన్ని తీసుకొని వారు రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలోనే ఉదయం వరకు ఉన్నారు. భోజనం ఉదయం వరకు ఉన్నది. ఇలా అన్నారు. మన మన మధ్యలో ఒక జాతి మధ్యలో ఒక ఒప్పందం ఉండెను. దాని సమయం పూర్తి అయినది. మేము 12 మందిని వేరు వేరుగా కూర్చోబెట్టాను. వారిలో ప్రతి ఒక్కరి వద్ద కొంత మంది ఉన్నారు. అల్లాహ్ యే బాగుగా ఎరుగును. అనగా ఆ ఒప్పందం చేసుకున్న 12 మందిని. వారితో పాటు కొంత మంది ఉన్నారు. మరల ఇలా అన్నారు. ప్రతి ఒక్కరి వద్ద ఎంత మంది ఉన్న విషయం అల్లాహ్ యే బాగుగా ఎరుగును. కాని వాస్తవానికి ఎంత మంది ఉన్నారనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారిని ప్రజలతో పాటు పంపించారు. అనగా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి ఇలా అన్నారు. ఆ భోజనాన్ని వారందరు తిన్నారు. బహుశా ఇలాంటి పదాలనే వాడారు. అల్లాహ్ తాలా ఈ విధముగా సమృద్ధిని కల్పించాడు. హ॥జ్రత్ అబూబకర్ రజి భోజనంలో కూడ సమృద్ధి జరిగింది. (సహి బుఖారిచ కితాబుల్ మనాకిబ్, బాబ్ ఎలామాతున్నుబువ్వతు ఫిల్ ఇస్లామీ, హదీస్ సంఖ్య 3581)

హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను ఉద్దేశించి " మీలో ఎవరైన ఈ రోజు ఏ నిరుపేదకైన భోజనం పెట్టారా?" అని అడిగారు. అందుకు హ॥జ్రత్ అబూబకర్ రజి " నేను మస్జిద్‌లోకి ప్రవేశించుచుండగా ఒకరు నన్ను అడిగారు. అటు ఇటు చూడగా అబ్దుర్రహ్మాన్ చేతిలో ఒక రొట్టె ముక్కను చూశాను. ఆ రొట్టెను ముక్కను తీసుకొని ఆ యాచకుడికి ఇచ్చాను" అని తెలిపారు. (సునన్ ఇబ్నే దావూద్, కితాబు జ్జకాత్, బాబుల్ మసాలతు ఫిల్ మస్జిద్, హదీస్ సంఖ్య 1670) ఆ విధముగా ఒక యాచకుడు అడిగాడు. కావున నా కుమారుడి చేతిలో ఉన్న రొట్టెను అతనికి ఇచ్చివేశాను.

హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: " హ॥జ్రత్ అబూబకర్ అజి కుమారుడు అబ్దుర్రహ్మాన్ కూడ ఖలీఫాకు అర్హుడే. వారి స్వభావం హ॥జ్రత్ ఉమర్ రజి కంటే సున్నితముగానే ఉంటుందని ప్రజలు భావించేవారు. సామర్థ్యం కూడ వారి కంటే తక్కువేమి లేదు. అబూబకర్ రజి తరువాత వారే ఖలీఫాగా బాధ్యతలు చేపట్టవలసింది. కాని హ॥జ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కోసం హ॥జ్రత్ ఉమర్ రజిను ఎన్నుకున్నారు. నిజానికి హ॥జ్రత్ అబూబకర్ రజి మరియు హ॥జ్రత్ ఉమర్ రజి స్వభావాలు భిన్నముగా ఉంటాయి. హ॥జ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ ద్వారా ఎలాంటి స్వప్రయోజనాలను ఆశించలేదు. నిజానికి వారు రజి మానవ సేవా కార్యక్రమాలనే గొప్పగా భావించేవారు. "

హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. "సూఫీలకు చెందిన ఒక కథనము కూడ గలదు. (ఇది ఎంత వరకు సత్యం అనేది అల్లాహ్‌కు తెలియును) హ॥జ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత హ॥జ్రత్ ఉమర్ రజి హ॥జ్రత్ అబూబకర్ రజి సేవకున్ని పిలిచి మీ యజమాని ఎలాంటి సత్కార్యములు చేసేవారు. వాటిని నేను కూడ చేస్తాను అని అన్నారు. ఆ సేవకుడు ఇతర అనేక సత్కార్యములను తెల్పిన తరువాత ఈ సత్కార్యమును గూర్చి కూడ ప్రత్యేకముగా చెప్పాడు. ప్రతి రోజు హ॥జ్రత్ అబూబకర్ రజి రొట్టెలను తీసుకొని " భోజనాన్ని తీసుకొని " ఫలాన చోటుకు వెళ్ళేవారు. నన్ను అక్కడ నిలబెట్టి వారు రజి ఇంకా ముందుకు వెళ్ళేవారు. వారు ఏ పని మీద అక్కడి వెళ్ళేవారో నాకు మాత్రం తెలియదు అని అన్నాడు. మొత్తానికి హ॥జ్రత్ ఉమర్ రజి ఆ సేవకున్ని వెంటతీసుకొని భోజనాన్ని తీసుకొని ఆ సేవకుడు చెప్పిన వైపు బయలు దేరినారు. ముందుకు వెళ్ళిచూడగా ఆ గుహలో ఒక కాళ్ళు చేతులు లేని ఒక అంధుడు అక్కడ కూర్చొని ఉన్నాడు. హ॥జ్రత్ ఉమర్‌రజి ఆ వైకల్యుని నోటిలో ఒక ముద్దను తినిపించాడు. అందుకు అతడు ఏడ్చినాడు. ఆపై అల్లాహ్ తాలా అబూబకర్‌ను కరుణించుగాకా!, ఎంత పుణ్యాత్ముడు అతడు అని పలికాడు. అప్పుడు హ॥జ్రత్ ఉమర్ రజి ఇలా అడిగారు. ఓ బాబా! అబూబకర్ రజి మృతి చెందిన విషయం నీకు ఎలా తెలిసింది?. ఆ అంధుడు ఇలా అన్నారు. నా నోటిలో దంతాలు లేవు. అందుకని అబూబకర్ రజి భోజనాన్ని మెత్తగా నమిలి నాకు తినిపించేవాడు. కాని నేడు నా నోటిలోకి గట్టిగా ఉన్నటువంటి భోజనపు

ముద్ద వచ్చింది. కావున ఈ ముద్దను తినిపించేవారు అబూబకర్ రజి కాదు, మరొక వ్యక్తి అని గ్రహించాను. పైగా అబూబకర్ రజి ఎన్నడు సెలువు పెట్టేవాడు కాదు. ఇన్ని రోజులు రాలేదు కావున నిశ్చయముగా వారు ఈ ప్రపంచంలో లేరు. అని అన్నాడు. " హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. "చక్రవర్తిత్వంతో హజ్రత్ అబూబకర్ రజి సాధించిన ఘనకార్యమేమిటి?." వారికి లభించిన చక్రవర్తిత్వంతో లేదా ఖిలాఫత్‌తో వారు ఏమియును సాధించలేదు. " ప్రభుత్వ సంపదను తనదిగా చేసుకున్నారా?. " వారు అలా చేసుకోలేదు. " ప్రభుత్వ స్థలాలను తన పేరు మీద చేసుకున్నారా? అలా ఎన్నడు చేయలేదు. వారి బంధువులకు లభించిన వారసత్వపు ఆస్తులు కూడ అవి వారి వ్యక్తిగతమైన అస్తులు మాత్రమే. "

(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 17, పుట 497-495) కేవలం ఒకే ఒక ప్రత్యేకత ఉన్నది. అది వారు చేసిన మానవసేవా కార్యక్రమాలు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " ధర్మశాస్త్రానికి చెందినవి రెండు ముఖ్యా అంశాలు మాత్రమే. ఒకటి అల్లాహ్ హక్కులు, రెండవది అతని దాసుల హక్కులు. " ఈ రెండే హక్కులు ఒకటి అల్లాహ్ హక్కు రెండవది అతని దాసుల హక్కులు. మరల ఇలా తెలిపారు. " ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంను చూడండి. వారు (స) తమ జీవితాన్ని సేవాకార్యక్రమాలలో ఎలా గడిపారో చూడండి. అదే విధముగా హజ్రత్ అలీ రజిను కూడ చూడండి. వారు రజి ఎన్ని అతుకులు వేసుకునేవారనగా ఎక్కడా వస్త్రమే కనిపించేదికాదు. హజ్రత్ అబూబకర్ రజి ఒక వృద్ధురాలికి క్రమం తప్పకుండా హల్వాను తినిపించేవారు. ఆమే సౌఖ్యాలను చూసుకునేవారు. నిరంతరం చేయడం ఎంత కష్టమైన పనియో ఆలోచించి చూడండి. వారు రజి మృతి చెందినప్పుడు " అనగా హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందినప్పుడు "ఆ వృద్ధురాలు చుట్టు ప్రక్కల వారితో ఈ రోజు అబూబకర్ రజి మృతి చెందాడు అని చెప్పుకోసాగింది. పొరుగు వారు ఆమేను నీకేమైన దైవవాణి అందినదా? లేదా సువార్తా అందినదా? అని అడిగారు. అందుకు ఆమే ఈ రోజు హల్వా తీసుకొని రాలేదు. అందుకే మృతి చెందారని అర్థమైంది అని సమాధానం ఇచ్చింది. అనగా ప్రాణాలతో ఉన్నచో హల్వా తీసుకరాకపోవడం అనేది అసాధ్యం. చూడండి! ఎంతటి సేవాదృక్పథం. ఇలాంటి మానవ సేవా కార్యక్రమాలనే అందరు చేయాలి. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 54, ఎడిషన్ 1984)

వారు రజి ఇతరుల లోపాలను కప్పిపుచ్చు ప్రామాణికంను గూర్చి కొన్ని కథనాలు ఈ విధముగా గలవు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. ఒకవేళ నేను ఏ దొంగనైన పట్టుకున్నచో అల్లాహ్ తాలా అతని నేరాన్ని క్షమించినచో బాగుండును అని కోరుకుంటాను.

అత్తభ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 5, పుట 9 బాబు త్తభ్ఖతుల్ ఊలా మిన్ అహిలిల్ మదీనతు...... దారుల్ కుతుబుల్ ఇల్మిత్ బెహ్రూత్ 2012)

వీరత్వం మరియు విరోచితంలను గూర్చి కూడ ఈ విధముగా కథనాలు గలవు. హజ్రత్ అబూబకర్ రజి వీరత్వం మరియు విరోచితాలకు ఒక ప్రతిరూపం. ఇస్లాం కొరకు మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానాల వలన వారు రజి పెద్ద పెద్ద ఆపదలను కూడ లేక్కచేయకుండా ముందుకు దూకేవారు. మక్కా జీవితంలో వారు రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి పట్ల ఏదేని బాధ, ఆపద పోంచి ఉన్నదని తెలిసినా కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడడం కోసం, సహాయం అందించడం కోసం గోడలా హుజూర్ (స) ముందు నిలబడేవారు. షోఅబ్ అబీ తాలిబ్‌లో మూడు సంవత్సరాల వరకు ఖైదిగా ఉన్నప్పుడు మరియు ముట్టడి చేసిన కాలంలో నిలకడతో, పట్టుదలతో అక్కడే కాపలాగా నిలిచేవారు. ఆ తరువాత ప్రస్తానం సమయంలో కూడ వారికి (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం మరియు సామిప్యంల అరుదైన అద్భుత అవకాశం లభించినది. నిజానికి ఆ పరిస్థితి ప్రాణాపాయ స్థితిగా చెప్పుకోవచ్చును. కొనసాగిన యుద్దాలన్నింటిలో హజ్రత్ అబూబకర్ రజి కేవలం యుద్ధంలో పాల్గొనడమే గాకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రక్షణ బాధ్యతలను కూడ గొప్పగా నెరవేర్చేవారు. వారి రజి ఈ ధైర్యసాహసాలను గూర్చి ప్రస్తావించుతూనే హజ్రత్ అలీ రజి ఒకసారి ప్రజలను ఉద్దేశించి ఓ ప్రజలారా! ప్రజలందరిలో అందరి కంటే ధర్యవంతుడు ఎవరు? అని అడిగారు. అందుకు ప్రజలు ఓ అమీరుల్ మోమినీన్! మీరే కదా! అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు. నా విషయానికి వచ్చినచో ఎవరైతే నాతో పోటికి వచ్చారో నేను వారితో న్యాయబద్ధముగా వ్యవహరించాను. అనగా శత్రువును చంపాను. కాని అందరి కంటే గొప్పధైర్యవంతులు మాత్రం హజ్రత్ అబూబకర్ రజి.

మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు బదర్ యుద్ధ సమయంలో ఒక గుడారమును ఏర్పాటు చేశాము. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు శత్రువులు చేరకుండా అడ్డుకోవడానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కాపలాగా ఎవరు ఉంటారు? అని చర్చించుకోసాగాము. అల్లాహ్ ప్రమాణం! అప్పటి వరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఎవరు కూడ వెళ్ళలేదు. కాని హజ్రత్ అబూబకర్ రజి తమ ఖడ్గాన్ని చేతపట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కాపలాగా నిలిచారు. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు ఏ శత్రువు చేరకుండా నిలబడ్డారు. ఒకవేళ ఎవరైన ప్రయత్నించినా ముందుగా అతడు హజ్రత్ అబూబకర్ రజితో పోరాడవలసి ఉంటుంది. కావున అందరి కంటే గొప్ప ధైర్యవంతుడు వారు రజి.

అదే విధముగా ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే తప్పుడు ప్రచారం వ్యాపించగా అందరి కంటే ముందుగా హజ్రత్ అబూబకర్ రజి శత్రువులను చీల్చుకుంటూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరుకున్నారు.

ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు కేవలం 11 మంది అనుచరులే ఉన్నట్లుగా చెప్పుకోవడం జరుగుతుంది. వారిలో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి మరియు అబూదజాన రజిల పేర్లు కూడ పేర్కొనడం జరుగుతుంది. ఉహద్ యుద్ధంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నటు వంటి లోతట్టు ప్రాంతంలో హుజూర్ (స)కు కాపలా ఉన్న కొంతమంది అనుచరులలో హజ్రత్ అబూబకర్ రజి ఒకరు. ఖందఖ్ యుద్ధంలో హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉంటూ హుజూర్ (స) గుంతలు త్రవ్వుచున్నప్పుడు దుప్పటిలో మట్టిని నింపి బయట పారబోసి వచ్చేవారిలో కూడ పాల్గొన్నారు.

హుదేబియా ఒప్పంద సమయంలో తమ ప్రాణాలను కూడ అర్పించుతాము అని బైఅత్ చేయువారిలో కూడ హజ్రత్ అబూబకర్ రజి పాల్గొన్నారు. కాని ఒప్పందం వ్రాస్తున్న సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ అబూబకర్ రజి చూపించిన వినయం, విధేయత, ముందుచూపు, విశ్వాసం, నిలకడ వంటి వాటిని చూసి హజ్రత్ ఉమర్ రజి ఆ తరువాత తమ జీవితాంతం బాధపడుతూనే ఉండిపోయారు.

తాయిఫ్ యుద్ధంలో కూడ హజ్రత్ అబూబకర్ రజి పాల్గొన్నారు. అదే విధముగా వారి రజి కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజి కూడ ఆ యుద్ధంలో పాల్గొన్నారు. హజ్రత్ అబూబకర్ రజి గారి ఈ నవయువ కుమారుడే ఈ యుద్ధంలో అమరుడైనారు. (సీరత్ సయ్యదినా అక్బర్ రజి, ఉస్తాజ్ ఉమర్ అబూ న్నసర్, అనువాదం ఉర్దూ, పుట 367,354, 369, 376, ముస్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్) (సీరత్ సయ్యదినా సిద్దీఖే అక్బర్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి. రచయిత సేలాబి అనువాదం, పుట 107, అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్ పాకిస్తాన్)

ఆ తరువాత కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 30వేల మంది సైన్యాన్ని తీసుకొని తబూక్ యుద్ధం కోసం బయలుదేరినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత మంది సైన్యాధ్యక్షులను నియమించారు. వారికి పతాకములను అందించారు. ఆ క్రమంలో కూడ అందరి కంటే పెద్ద పతాకమును హజ్రత్ అబూబకర్ రజికే అందించారు. (సీరత్ సయ్యదినా సిద్దీఖే అక్బర్, ఉస్తాద్ ఉమర్ అబూన్నసర్ ఉర్దూ అనువాదం, పుట 381, ముస్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్)

హజ్రత్ సల్మా బిన్ అకూఉ రజి ఇలా తెలిపారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు 7 యుద్ధాలలో పాల్గొన్నాను. అంతేగాకుండా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపించిన యుద్ధ సైన్య బృందాలలో 9 సైనిక బృందాలలో కూడ పాల్గొను భాగ్యము నాకు లభించింది. ఆ యుద్ధాలలో నేను అప్పుడప్పుడు హజ్రత్ అబూబకర్ రజి బృందంలో ఉండేదానిని, అప్పుడప్పుడు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి బృందంలో ఉండేదానిని. (సీరత్ సయ్యదినా సిద్దీఖే అక్బర్, ఉస్తాజ్ ఉమర్ అబూన్నసర్, ఉర్దూ అనువాదం, పుట 356, ముస్తాఖ్ బుక్ కార్నర్ లాహోర్) ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మృతి చెందిన తరువాత అరబ్ ప్రాంతం మొత్తం ధర్మభ్రష్టత్వమును ఎంచుకున్నప్పుడు అట్టి పరిస్థితులలో కూడ హజ్రత్ అబూబకర్ రజి చూపించిన ధైర్య సాహసాలకు వారు రజి గారే నిలువెత్తు నిదర్శం. ఈ వివరణను గూర్చి ప్రస్తావన గతంలోనే కొనసాగింది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: " ఒకసారి అవిశ్వాసులు హుజూర్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మెడలో ఒక పట్టావేసి బలంగా లాగసాగారు. హజ్రత్ అబూబకర్ రజికు ఈ విషయంలో తెలియగా వారు పరుగెత్తుకుంటూ వచ్చారు. వారు రజి ఆ అవిశ్వాసులను చెదర గొట్టారు. ఆపై ఇలా అన్నారు. ఓ ప్రజలారా! మీకు అల్లాహ్ భయమే లేదా? నా సంరక్షకుడు అల్లాహ్ అని ప్రకటిస్తున్నందుకే ఒక వ్యక్తిని మీరు ఇలా చిత్రహింసలకు గురి చేస్తారా?. వారు మీ నుండి ఎలాంటి ఆస్తులను అడగడం లేదుకదా?. అలాంటప్పుడు మీరు వారిని ఎందుకు చిత్ర హింసలకు గురి చేస్తున్నారు? అని అడిగారు.

అనుచరులు ఇలా తెలిపారు. మేము మా కాలంలో అందరి కంటే ధైర్యవంతుడు హజ్రత్ అబూబకర్ రజి అని భావించేవారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినచో ఇస్లాం అంతరించిపోతుందని శత్రువులు భావించేవారు. అందుకే ఎవరికి కూడ హుజూర్ (స)పై దాడి చేసే అవకాశాన్ని కల్పించకూడదని ఎల్లప్పుడు అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కన నిలబడేవారు. ఈ క్రమంలోనే బదర్ ప్రాంతంలో అవిశ్వాసులతో యుద్ధం జరిగింది. అనుచరులు పరస్పరం చర్చించుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఒక గుడారంను ఏర్పాటు చేశారు. ఆపై వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్ (స)! మీరు ఈ గుడారంలోనే ఉండండి, మీరు మా విజయం కోసం దుఆలు చేయండి, మేము శత్రువులతో పోరాడుతాం అని విన్నవించుకున్నారు. ఆ తరువాత మరల వారు ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్(స)! మేము మీకు నమ్మకంను కల్గించు విషయమేమనగా, నిజానికి మా అందరిలో స్వచ్ఛత ఉన్నది. కాని మదీనాలో ఉన్న వారిలో మా కన్న ఎక్కువ స్వచ్ఛత, విశ్వాసం ఉన్నాయి. శత్రువులతో యుద్ధం చేయవలసి ఉంటుందని వారికి తెలియదు. తెలిసినచో వారు తప్పకుండా ఈ యుద్ధంలో పాల్గొనేవారు. " బదర్ యుద్ధానికంటే ముందు ఖచ్చితముగా యుద్ధం చేయవలసి ఉంటుందని తెలియదు. తెలిసినచో వారందరు పాల్గొనేవారు.

"ఓ రసూలుల్లాహ్ (స)! మేము మీ కోసం వేగంగా పరుగెత్తునట్టి ఒక ఒంటెను మీ గుడారం వద్ద కట్టివేశాము, మీకు కాపలాగా అబూబకర్ రజి ఉన్నారు. వారి కంటే ధైర్యవంతులు, వీరులు మాలో మరెవ్వరు కూడ లేరు. కావున ఓ రసూలుల్లాహ్ (స) ఒకవేళ మేము ఈ యుద్ధంలో ఓడిపోయినచో (దేవుడు అలా చేయకుండుగాక!) మీరు వెంటనే అబూబకర్ రజితో పాటు ఈ ఒంటెపై కూర్చొని మదీనాకు చేరుకోండి. అక్కడ శత్రువులతో పోరాడుటకు ఒక నూతన సైన్యం సిద్ధముగా ఉన్నది. వారిని మీరు తీసుకరండి. వారు మా కంటేఎక్కువ విశ్వాసం, వినమ్రత కల్గినవారు. "

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. "ఈ ఘటన ద్వారనే అర్థం చేసుకోండి. హజ్రత్ అబూబకర్ రజి ఎంతటి త్యాగానికైన సిద్ధముగా ఉండేవారు. " (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 39, పుట 220-221)

మరొక సందర్భమును పురస్కరించుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. "ఒకసారి కొందరు ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అందరి కంటే ఎక్కువ ధైర్యశాలి, వీరుడు ఎవరు? అని అనుచరులను అడిగారు. నేడు సున్ని షియాలను గూర్చి చర్చించుకున్నట్లే ఆ కాలంలో కూడ ఎవరితోనైన అనుబంధం ఏర్పడినచో వారిని గూర్చి పొగిడేవారు. అనుచరులను ఈ ప్రశ్న అడిగినప్పుడు వారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు. మాలో ఎవరైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కన కాపలాగా నిలబడేవారో వారినే అందరి కంటే ధైర్యశాలి, వీరోచితుడు అని మేము భావించేవారము. ఈ ప్రత్యేకతను ఒక యుద్ధ వీరుడు అర్థం చేసుకోగలడు, ఇతరులు ఎవ్వరు కూడ అర్థం చేసుకోలేరు. " ఎవరికైతే యుద్ధంను గూర్చిన సరైన అవగాహన ఉంటుందో, ఎవరికైతే యుద్ధంలో ఎదురయ్యే ఆపదల పట్ల అవగాహన ఉంటుందో వారే అర్థం చేసుకోగలరు. ఎక్కడైతే ఎక్కువ ఆపద ఉంటుందో అక్కడ నిలబడడం ఎంతటి ధైర్యాన్ని కోరుకుంటుందో వారే అర్థం చేసుకోగలరు. మొత్తానికి మరల ఇలా తెలిపారు. " వాస్తవం ఏమిటనగా ఏ వ్యక్తి అయితే దేశం కోసం, జాతి కోసం తమను తాము అర్పించుకుంటారో వారిని అంతమొందించి వారి మరణంతో అన్ని రకాల సమస్యలను, తగాదాలను అంతం చేయాలనే ఉద్దేశంతో శత్రువులు వారి వైపే ఎక్కువ బల ప్రయోగం చేస్తుంటారు. " అలాంటి చోట ఆ వ్యక్తియే నిలబడుతాడు." అనగా వారిని కాపాడడం కోసం, ఆ ప్రధానుడిని రక్షించడం కోసం " అందరి కంటే ఎక్కువ ధైర్యశాలియే అక్కడ నిలబడుతాడు ఆ తరువాత అనుచరులు ఇలా తెలిపారు. హుజూర్ (స) వద్ద అధికముగా హజ్రత్ అబూబకర్ రజి గారే నిలబడేవారు. కావున మా దృష్టిలో కూడ వారే అందరి కంటే ఎక్కువ ధైర్యవంతులు, పరాక్రమకారుడు. "

(తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 366)

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు బనీ ఇస్రాయీల్ అధ్యాయమునకు చెందిన రెండవ సూక్తిని విశ్లేషిస్తూ ఒకచోట ఇలా తెలిపారు. " ఇక్కడ కూడ గ్రహించ వలసిన విషయమేమనగా అస్రా బి అబ్‌దిహీ ద్వారా నడిపించు వారు మరొకరు అని తెలుస్తుంది. ఇందులో నడిచేవారికి ఎలాంటి అధికారం లేకుండెను. ప్రస్థాన ఘట్టము కూడ ఈ విధముగానే కొనసాగింది. హుజూర్ (స) రాత్రివేళలోనే బయలుదేరినారు. ఇలా తమ అభీష్టం మేరకు బయలు దేరలేదు. ఆ సమయంలో హుజూర్ (స) తప్పని పరిస్థితులలో బయటికి వెళ్ళవలసి వచ్చింది. అవిశ్వాసులు హుజూర్ (స) ను హత్య చేయుటకు హుజూర్ (స) ఇంటిని చుట్టు ముట్టారు. కావున ఈ ప్రయాణంలో హుజూర్ (స) అభీష్టం ఏమియు లేకుండెను. నిజానికి దేవుని ఆకాంక్షయే హుజూర్ (స)ను తప్పకుండా బయలు దేరునట్టు చేసింది. " మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. మరల దైవదృశ్యంలో బైతుల్ ముఖద్దస్ ను సందర్శించుటకు హుజూర్ (స)కు తోడుగా జిబ్రాయీల్ ఏ విధముగా తోడుగా ఉన్నాడో అదే విధముగా ప్రస్థాన సమయంలో అబూబకర్ రజి కూడ హుజూర్ (స)కు తోడుగా ఉన్నారు. ఒక విధముగా చెప్పదలచినచో ఏ విధముగా జిబ్రాయీల్ అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా నడుచుకునేవారో అదే విధముగా అబూబకర్ రజి కూడ హుజూర్ (స) తో నడుచుకునేవారు. జిబ్రాయీల్ యొక్క అర్థంను చూసినచో అల్లాహ్ తాలా యొక్క పరాక్రమవంతుడు అని అర్థం. హజ్రత్ అబూబకర్ రజి కూడ అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక దాసుడు. ధర్మం విషయంలో భయమే ఎరుగని పరాక్రమ వంతుడిని పోలినవారు. "

(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 296)

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక చోట ఇలా తెలిపారు: " వాస్తవమేమనగా, అల్లాహ్ తాలా వాక్యములపై విశ్వాసాన్ని పెంచుకున్న తరువాత మానవ హృదయంలో నిరాశ నిస్పృహలు ఎన్నడు జనించవు. " అల్లాహ్ తాలాపై సంపూర్ణ విశ్వాసం ఉన్నచో మనస్సులో ఎన్నడు నిరాశ జనించదు. " రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం పరిస్థితిని చూసిన తరువాత ఉదా॥ సూర్ గుహలో జరిగిన సన్నివేశం తరువాత ఏ విధమైన నమ్మక పరిస్థిలు కనిపిస్తున్నాయా?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రివేళ చీకటిలో తమ ఇంటిని వీడి సూర్ గుహలోకి వచ్చి దాక్కున్నారు. ఆ గుహ యొక్క ప్రవేశం చాలా విశాలంగా ఉన్నది. ప్రతి మానవుడు చాలా సులువుగా ఆ గుహలోకి త్రొంగి చూడవచ్చును. దిగి చూడవచ్చును. కేవలం ఒకే ఒక మిత్రుడు హుజూర్ (స)కు తోడుగా ఉన్నాడు. అన్నింటిని మించి వారు ఇరువురు ఆయుధాలు లేకుండా, ఎలాంటి సహాయక శక్తి లేకుండా ఉన్నారు. మక్కాకు చెందిన ప్రజలు ఆయుధాలతో సూర్ గుహ వరకు చేరుకున్నారు. వారిలో కొందరు మనం ఆ గుహలోకి త్రొంగి చూసినచో బాగుంటుంది, ఒకవేళ వారు గుహలో ఉన్నట్లైయితే వారిని పట్టుకోవచ్చును అని కూడ సలహా ఇచ్చారు. శత్రువులు అంతగా సమీపంలోకి రావడాన్ని చూసి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఏడ్చారు. ఆ స్థితిలోనే ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! శత్రువులు మనకు అతి దగ్గరికి చేరుకున్నారు. అందుకు హుజూర్ (స) ఎంతో ఉత్తేజంతో లా తహ్‌జన్ ఇన్నల్లాహ మఅనా అబూబకర్ ఎందుకు భయపడుతున్నావు?. అల్లాహ్ తాలా మనతోనే ఉన్నాడు. భయపడుతున్న సమయంలో ఎంతటి వైభవంతమైన ఉనికి ఆ సమయంలో వారి ముందుకు వచ్చిందో చూడండి!. ఈ ఘటన సమయంలో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయడానికి లేదా బంధించడానికి శత్రువులకు ఇంకా ఏమి కావాలి. కాని శత్రువులు బలవంతులైనప్పటికి, సైనికులు వారితో ఉన్నప్పటికి, వారి వద్ద ఆయుధాలు ఉన్నప్పటికి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం ఒంటరిగానే ఉ

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

న్నప్పటికి కేవలం ఒకే ఒక మిత్రుడితో గుహలో ఉన్నప్పటికి, ఆయుధాలు వారి వద్ద లేనప్పటికి, ప్రభుత్వ సహాయ సహాయ సహకారాలు హుజూర్ (స)కు అందనప్పటికి, హుజూర్ (స)కు తోడుగా ఎలాంటి సైన్యం లేనప్పటికి, అసంఖ్యాకమైన శత్రువులను హుజూర్ (స) తమ ముందు నిలబడి ఉండడాన్ని చూసినప్పటికి హుజూర్ (స) మాత్రం లా తహ్జన్ ఇన్నల్లాహ మఅనా అని పలికారు. శత్రువులు బలవంతులని నీవు ఎందుకు భావిస్తున్నావు? వారు అల్లాహ్ కంటే బలవంతులా?. అల్లాహ్ తాలా మనకు తోడుగా ఉన్నప్పుడు భయపడవలసిన అవసరం మనకెందుకు అని అన్నారు. హజ్రత్ అబూబకర్ రజి కూడ తమ కోసం భయపడడం లేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం భయపడుతున్నారు.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు " కొందరు షియ్యా ప్రజలు ఈ ఘటనను ప్రస్తావించి ఇలా అంటూ ఉంటారు. అబూబకర్ రజి నవూజ్ బిల్లాహ్ అవిశ్వాసుడు. వారు తమ ప్రాణాలను అర్పించుటకు భయపడేవారు. నిజానికి చరిత్రను చూసినచో ఎంతో స్పష్టముగా లిఖించబడి యున్నదమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడైతే లా తహ్జన్ ఇన్నల్లాహ మఅనా అని అన్నారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్! నేను నా ప్రాణాల కోసం భయపడడం లేదు. ఒకవేళ నేను చంపబడిన కూడ ఒకే వ్యక్తి ప్రాణాలు పోతాయి. కాని నేను మీ కోసం భయపడుతున్నాను. ఎందుకంటే ఒకవేళ మీ ప్రాణాలకు ఏమైన నష్టం వాటిల్లినచో సత్యం ఈ ప్రపంచం నుండి కనుమరుగు అవుతుంది."

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 28, పుట 416-417)

మరొక చోట హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు గారు ఈ విధముగా తెల్పుచున్నారు. ఈ విషయం ప్రవక్తలకే కేటాయించలేదు. వారు కాకుండా అన్ని సమయాలలోను ఇలాంటి ప్రజలు జన్మిస్తూనే ఉంటారు. వారు చేసిన పని అన్యులు చేయలేక పోతారు.

ఉదా॥ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హును తీసుకోండి. హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి ఏ వ్యక్తి కూడ వారు రజి ఒకానొక సమయంలో తమ జాతికి నాయకత్వం వహిస్తారని ఊహించి ఉండరు. సాధారణముగా వారు రజి చాలా సున్నిత మనస్థత్వం గలవారని, బలహీన స్వభావం గలవారని భావిస్తుంటారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంనాటి యుద్ధాలను చూడండి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ యుద్ధంలో కూడ హజ్రత్ అబూబకర్ రజిను సైన్యాధ్యక్షుడిగా నియమించిన దాఖాలలు లభించవు. ఆఁ కొన్ని చిన్న చిన్న యుద్ధాలకు అధికారిగా నియమిస్తూ పంపించినట్లు తెలుస్తుంది.కాని పెద్ద పెద్ద యుద్ధాలలో ఎల్లప్పుడు ఇతరులనే సైన్యాధ్యక్షుడిగా నియమించి యుద్ధానికి పంపించేవారు. అదే విధముగా ఇతర పనులలో కూడ వారిని రజి ఇంచార్జ్‌గా కూడ నియమించలేదు. ఇకపోతే ఖుర్ఆన్ కరీం బోధనలను చూసిన లేదా న్యాయ పరమైన వ్యవహారాలను చూసిన కూడ వాటిని కూడ హజ్రత్ అబూబకర్ రజికు అప్పగించినట్లు మనకు కనిపించదు. (హజ్రత్ అబూబకర్ రజికు అప్పగించలేదు.) కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం అబూబకర్ కాలం వచ్చినప్పుడు, అబూబకర్ చేయు పనులను ఇతరులు ఎవ్వరు చేయలేరని తెలుసు కున్నారు. ఈ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు ముసల్మానులలో ఎవరు ఖలీఫాగా ఎన్నుకోబడాలి అనే అంశంలో భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఆ సమయంలో వారే ఖలీఫాగా ఎన్నుకోబడుతారనే విషయంలేదు హజ్రత్ అబూబకర్ రజి కూడ తెలియదు. హజ్రత్ ఉమర్ రజి మరియు ఇతరులే ఖలీఫాగా అర్హులని వారు భావించసాగారు. అన్సార్‌లలో ఉత్సాహం పొంగుకొచ్చింది. వారిలో నుండే ఖలీఫా ఎన్నుకోబడాలని వారు ఆకాంక్షను తెలిపారు. ఎందుకనగా తామే ఇస్లాం కోసం త్యాగాలు చేశామని వారు భావించసాగారు. అందుకే ఖిలాఫత్ కూడ తమ హక్కుగానే అన్సార్‌లు ఆలోచించ సాగారు. మరోవైపు ముహాజిర్లు కూడ ఖలీఫా మాలో నుండే ఎన్నోకోబడాలి అని వాదించసాగారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి వలన ఒక తగాద ఏర్పడింది. ఒకవైపు అన్సార్ ఖలీఫా మాలో నుండి కావాలని కోరుకోసాగారు. మరోవైపు ఖలీఫా మాలో నుండే కావాలని ముహాజిర్లు కోరుకోసాగారు. చివరికి అన్సార్‌లు ఒక ఖలీఫా మా నుండి మరొక ఖలీఫా ముహాజిర్ల నుండి ఎన్నుకోబడాలి అని తెల్పి తగాదను ముగించారు. ఈ తగాదను అంతమొందించుటకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఆ సమయంలో నేను హజ్రత్ అబూబకర్ రజి చాలా పుణ్యాత్ముడు, మంచివారు, మహాత్ములే అయినా ఈ తగాదను అంతమొందించలేరని భావించాను. (వారి కోసం ఇది చాలా కష్టమైన పని) ఈ సమస్యను ఎవరైన పరిష్కరించు వారు ఉన్నచో హజ్రత్ ఉమర్ రజి తెల్పుచున్నారు అది నేనే. ఇక్కడ బలప్రదర్శన చూపించ వలసి ఉన్నది. సున్నితత్వం, ప్రేమతో పని జరుగదు. (హజ్రత్ అబూబకర్ రజి సున్నిత స్వభావం గలవారు, ప్రేమతో వ్యవహరించువారు) ఈ క్రమంలోనే హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. నేను ఆలోచించి ఆలోచించి ఖలీఫా ఖురైష్‌లలో నుండే ఎన్నుకోబడాలి అని, అదే విధముగా ఒక ఖలీఫా ముహాజిర్ల నుండి మరొ ఖలీఫా అన్సార్‌ల నుండి ఎన్నుకోబడాలి అనే ఆలోచన తప్పుడు ఆలోచన అని నిరూపించుటకు కొన్ని ఆధారాలను సిద్ధం చేశాను. మరల వారు రజి ఇలా తెలిపారు. నేను చాలా ఆధారాలను ఆలోచించి పెట్టాను. ఆ తరువాత ఆ సమావేశానికి అనగా ఈ సమస్యకు పరిష్కారంను చూపునట్టి సమావేశానికి వెళ్ళాను. హజ్రత్ అబూబకర్ రజి కూడ నాతో ఉన్నారు. నేను ప్రసంగాన్ని ప్రారంభించాలని భావించాను. నేను ఆలోచించి సమీకరించుకున్న ఆధారాలతో వారిని ఒప్పించాలని చూశాను. ఈ సమావేశంలో మాట్లాడేంత ప్రభావశీలురు, దిగ్గజ మహావులు హజ్రత్ అబూబకర్ రజి కారని నేను భావించాను. కాని నేను లేచి నిలబడుచున్నాను. (హజ్రత్ ఉమర్ ఇలా తెలిపారు. నేను నిలబడ బోవుచున్నాను) హజ్రత్ అబూబకర్ రజి కోపంతో చేతితో నన్ను కొట్టి కూర్చో అని గట్టిగా అన్నారు. ఆ తరువాత స్వయముగా వారు రజి నిలబడి ఉపన్యాసాన్ని ప్రసంగించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. అల్లాహ్ ప్రమాణం! నేను ఆలోచించి పెట్టుకున్న ఆధారాలన్నింటిని హజ్రత్ అబూబకర్ రజి వినిపించారు. ఆ తరువాత మరికొన్ని ఆధారాలను కూడ వినిపించారు. అలా వినిపిస్తూనే పోయారు. మొత్తానికి చివరికి అన్సార్‌లు సంతృప్తిని వ్యక్త పరిచారు. వారందరు ముహాజిర్‌ల నుండే ఖలీఫా ఎన్నుకోబడాలనే విధానాన్నే బలపరిచారు.

వీరు ఆ అబూబకర్ రజిగారే. వీరిని గూర్చియే హజ్రత్ ఉమర్ రజి స్వయముగా ఇలా తెల్పుచున్నారు. వారు ఏదో ఒక తగాద విషయంలో దారిలో హజ్రత్ అబూబకర్ రజి దుస్తువులను చింపివేశారు. అంతేగాకా కొట్టుటకు కూడ సిద్ధమయ్యారు. వీరు ఆ అబూబకర్ రజి గారే. వీరిని గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ రజి సున్నిత మనస్థత్వం గలవారని తెలిపారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందుటకు ముందు హుజూర్ (స) హజ్రత్ ఆయిషా రజితో ఇలా అన్నారు. నా మనస్సులో పదే పదే నా తరువాత అబూబకర్ రజిను ఖలీఫాగా ప్రకటించాలనే కోరిక కల్గుతున్నది. కాని నేను అలా ప్రకటించలేక పోతున్నాను. ఎందుకనగా నా మరణం తరువాత అల్లాహ్ తాలా మరియు అతని విశ్వాస దాసులు అబూబకర్ ను కాదని మరెవ్వరిని ఖలీఫాగా ఎన్నుకోరనే విషయం నాకు తెలుసు. చూడండి. అదే విధముగా జరిగింది. వారిరజినే ఖలీఫాగా ఎన్నుకున్నారు. వారు సున్నిత మనస్థత్వం గలవారు, మృదు స్వభావం గలవారు, ఒకసారి వారి రజిను కొట్టడం కోసం దారిలో హజ్రత్ ఉమర్ రజి ముందుకు వచ్చారు. ఆపైఅబూబకర్ రజి దుస్తువులను చింపివేశారు. కాని ఆ సున్నిత మనస్థత్వం గల ఆ అబూబకర్ వద్దకు ఒకానొక సమయంలో హజ్రత్ ఉమర్ రజి వచ్చి, అరబ్ మొత్తం వ్యతిరేకిస్తున్నది. కేవలం మక్కా, మదీనా, ఒక చిన్న నగరంలోనే సామూహిక నమాజ్‌లు కొనసాగుచున్నాయి. మిగిలిన ప్రజలు నమాజ్ సల్పిన కూడ వారిలో భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఒకరు మరొకరి వెనకాల నమాజ్ సల్పుటకు సిద్ధముగా లేరు. ఈ విభేదాలు ఎంతగా ఏర్పడ్డాయి అనగా ప్రజలు ఎవరి మాటను వినడం లేదు. అరబ్‌కు చెందిన మూర్ఖులు అది కూడ 5 లేదా6 నెలల క్రితమే ఇస్లాంను స్వీకరించిన నూతన ముసల్మానులు జకాత్‌ను

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

తొలిగించమని అభ్యర్థించసాగారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. వీరికి జకాత్ అంశాన్ని గూర్చి సరైన అవగాహన లేదు. కావున ఒకటి రెండు సంవత్సరాలు వీరికి జకాత్ విషయంలో మినహాయింపు ఇచ్చినచో తప్పుఏముంది?. చూడండి. ఎప్పుడు చేతిలో ఖడ్గాన్ని తీసుకొని తిరుగుచుండే ఉమర్ రజి, ఎప్పుడూ ఏదో ఒక చిన్న చిన్న తగాద జరుగుతుండేది. పైగా ఓ రసూలుల్లాహ్ (స)! మీరు అనుమతించినచో నేను అతని తలను నరుకుతాను అని అడిగేవారు. అలాంటి వ్యక్తి ప్రజలకు ఎంతగా భయపడుతారు అనగా, ఎంతగా ఆందోళనకు గురి అవుతారు అనగా అబూబకర్ రజి వద్దకు చేరుకొని ఆ మూర్ఖపు ప్రజల కోసం కొంత కాలం వరకు జకాత్ నుండి మినహాయింపు ఇవ్వండి. నెమ్మది నెమ్మదిగా వారికి అర్థమయ్యేటట్లు చెప్పుద్దాం అని అన్నారు. కాని ఎంతో సున్నిత మనస్థత్వం గల అబూబకర్ రజిను గూర్చి హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. ఒకసారి నేను వారిని కొట్టడానికి సిద్ధమైనాను. వీధిలో నేను వారి దుస్తువులను చింపివేశాను. ఆ సమయంలో వారు ఎంతో కోపంతో ఉమర్ వైపు చూశారు. అనగా హజ్రత్ ఉమర్ రజి ఈ విషయంను గూర్చి వారితో ఈ విధముగా అన్నప్పుడు తిరుగుబాటు చేస్తున్న ప్రజలను ఏమి అనకు, రెండు సంవత్సరాల వరకు జకాత్‌ను తీసుకోకండి. ఆ తరువాత వారికి నచ్చజెప్పుదాం అని అన్నప్పుడు హజ్రత్ ఉమర్ ఈ విషయాన్ని పలుకగానే హజ్రత్ అబూబకర్ రజి ఎంతో కోపంతో ఉమర్ రజి వైపు చూశారు. ఆపై ఇలా అన్నారు. ఉమర్ రజి! అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేయని పనిని నన్ను చేయమంటున్నావా?. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. మీరు చెప్పేది సరైనదే. కాని ఈ ప్రజలు హదీసుల్ అహద్‌గా ఉన్నారు. శత్రువు సైన్యాలు మదీనా సరిహద్దుల వరకు చేరుకున్నాయి. ఇలాంటి వారు పెరుగుతూ పోవడం బాగుంటుందా?. దేశంలో అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడడం బాగుంటుదా?. లేక వారికి రెండు సంవత్సరాల కొరకు జకాత్ మినహాయింపు ఇవ్వడం బాగుంటుదా?, వారిని దేశ ద్రోహులుగా మారుద్దామా? లేదాఏదో ఒక రకముగా వారితో సంది చేసుకుందామా?. హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ శ్రతువు మదీనాలోకి చొచ్చుక వచ్చినా, మదీనా వీధులలో ముసల్మానులను ముక్కలు ముక్కలు చేసినా, మహిళల శవాలను కుక్కలు లాక్కు వెళ్ళినా నేను జకాత్ విషయంలో ఎలాంటి మినహాయింపు ఇవ్వను. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో వీరు ఒక త్రాడునైన జకాత్‌గా చెల్లించినచో నేను తప్పకుండా ఆ త్రాడును వసూలు చేస్తాను.

మరల వారు ఇలా తెలిపారు. ఉమర్ ఒకవేళ మీరు భయపడుచున్నచో మీరు నిస్సందేహంగా వెళ్ళిపోండి. నేను ఒక్కడినే ఈ ప్రజలతో పోరాడుతాను. వీరు తమ దుష్టత్వములను వీడనంత వరకు నేను వీరితోనే పోరాడుతాను. మొత్తానికి యుద్ధం జరిగింది. చివరికి వారు రజి విజయాన్ని సాధించారు. అనగా హజ్రత్ అబూబకర్ రజి విజయాన్ని సాధించారు. తమ మరణానికి ముందే వారు రజి మొత్తం అరబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకవచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి తమ జీవితంలో చేసిన కార్యక్రమాలలో ఇది కూడ ఒక భాగమే. మరొకరైనచో ఈ పని చేసేవారు కాదు.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 30, పుట 198-200)


హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: మక్కాకు చెందిన నాయకుల పట్ల ప్రజలలో ఎంతటి గౌరవ మర్యాదలు ఉండేవనగా ప్రజలు వారి ముందు మాట్లాడాలంటే భయపడేవారు. ఆ నాయకుల ఉపకారాలు ఆ ప్రజలపై ఎంతగా ఉండేవనగా వారు ఆ నాయకుల ముందు కన్ను ఎత్తి నిలబడేవారు కాదు. వారి గౌరవ మర్యాదలను గూర్చి తెలుసుకోదలచినచో హుదేబియా ఒప్పంద సమయంలో మక్కా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చర్చించడం కోసం ఏ నాయకుడిని పంపించారో అతడు మాట్లాడుతూ మాట్లాడుతూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తల వెంట్రుకలను తన చేతితో నెమిరాడు. ఆ దృశ్యాన్ని చూసి ఒక అనుచరుడు వెంటనే తన ఖడ్గపు పిడిని అతని చేతిపై కొట్టి నీ అపవిత్ర చేతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన వెంట్రుకలకు తగల నివ్వకుము అని హెచ్చరించాడు. అందుకు ఆ నాయకుడు ఈ వ్యక్తి ఎవరు? అని తెలుసుకోవడానికి కన్నులు ఎత్తి అతని వైపు చూశాడు. ఎవరు నా చేతిపై ఖడ్గపు పిడితో కొట్టారు? అని తెలుసుకోవాలను కున్నాడు. అనుచరులు అందరు ముఖ కవచాలను ధరించి యున్నారు. కావున వారి కన్నులు మరియు మెడయే కనిపించు చుండెను. అతడు కొంత సమయం వరకు శ్రద్ధగా చూశాడు. ఆపై ఇలా అన్నాడు. నీవు ఫలానా వ్యక్తివా?. అందుకు ఆ అనుచరుడు అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ నాయకుడు ఇలా అన్నాడు. నేను ఫలాన ఫలాన సందర్భములో మీ కుటుంబాన్ని ఫలాన ఫలాన సమయంలో కాపాడినాను. ఫలాన ఫలాన సమయంలో మీకు మేలు చేశాను. నీవు వాటిని మర్చిపోయావా? అంతేగాకా నీవు నా ముందు మాట్లాడుతావా? అని అడిగాడు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఆ ఉపకారాలను గూర్చి, అతడు చేసిన మేలును గూర్చి ప్రస్తావించుతూ ఇలా అన్నారు. నేడు మనం చూసినచో మేలు చేసిన వారికి కీడు తలపెట్టువారు ప్రజలలో అధికంగా ఉన్నారు. ఎవరికైన సాయంత్రం వేళ మేలు చేసినచో వారు ఉదయం వరకే ఆ మేలును మర్చిపోతుంటారు. అంతేగాకుండా నేను నీకు జీవితాంతం బానిసగా ఉండాలా? అని ఎదురు ప్రశ్నింస్తుంటాడు. కాని అరబ్‌లలో అట్టి మేలుకు కృతజ్ఞత చాలా ఉన్నత స్థాయిలో ఉంటుంది. ఇప్పుడది చాలా సున్నితమైన సందర్భం. అతడు తన ఉపకారాలను లెక్కించగా అనుచరుని చూపులు నేలపై వాలాయి. సిగ్గుతో వెనుకకు జరిగారు. ఉపకారానికి అంతటి కృతజ్ఞత ఉంటుంది. ఆ తరువాత అతడు మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చర్చలు కొనసాగించాడు. ఈ క్రమంలోనే అతడు ఇలా అన్నాడు. నేను అరబ్‌లకు తండ్రిలాంటి వాడిని. నేను మీతో చేయు అభ్యర్థన ఏమిటనగా మీరు మీ జాతి గౌరవాన్ని కాపాడండి. చూడండి! మీ చుట్టు ప్రక్కల ఉన్నవారు ఏదైన ఆపద వచ్చినచో వెంటనే పారిపోతుంటారు. మీకు చివరికి మీ జాతి వారే సహాయంను అందిస్తారు. అలాంటప్పుడు మీ జాతిని మీరే ఎందుకు కించ పర్చాలని చూస్తున్నారు. నేను అరబ్‌లకు తండ్రి లాంటి వాడిని. ఆ వ్యక్తి పదే పదే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నేను అరబ్‌లకు తండ్రి లాంటి వాడిని అనేవాడు. మీరు నా మాట వినండి. నేను చెప్పినట్లుగా మీరు ఉమ్రా చేయకుండానే తిరిగి వెళ్ళిపోండి. ఈ క్రమంలోనే అతడు తన మాటను బలంగా చెప్పడానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒప్పించడానికి మరల హుజూర్ (స) గడ్డాన్ని పట్టుకున్నాడు. హుజూర్ (స)ను, హుజూర్ (స) గడ్డంను పట్టుకునే విధానం చాలా బ్రతిమాలినట్లుగా ఉన్నది. ఎంతో దీనంగా అభ్యర్థిస్తున్నట్లుగా ఉన్నది. హుజూర్ (స)కు నచ్చజెప్పుటకు అతడు అలా పట్టుకుంటున్నాడు. కాని అందులో అగౌరవ కోణం కూడ ఉన్నందున అనుచరులు ఆ వ్యవహారాన్ని భరించలేక పోతున్నారు. అతడు బ్రతిమాలుతూ మరొకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గడ్డమును పట్టుకోగానే మరొక అనుచరుడు తమ చేతితో అతని చేతిపై బలంగా కొట్టాడు. ఆపై ఇలా అన్నారు. నీ అపవిత్రమైన చేతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గఢ్డానికి తగలనీవకుము అని అన్నారు. అతడు మరల కన్నులు ఎత్తి చూశాడు. ఇప్పుడు నన్ను అడ్డుకున్న వ్యక్తి ఎవరు? అని చూశాడు. చివరికి ఆ వ్యక్తిని గుర్తించి తన చూపును క్రిందికి వాల్చుకున్నాడు.

అవిశ్వాసులకు ప్రతినిధిగా వచ్చినటు వంటి ఆ నాయకుడు ఆ వ్యక్తిని గుర్తించిన వెంటనేతన చూపును నేలకు మరల్చుకున్నాడు. చూడగా వారు అబూబకర్ రజి గారు. కావున ఆ నాయకుడు ఇలా అన్నాడు. అబూబకర్ నీకు నేను ఎలాంటి ఉపకారం చేయలేదు అనే విషయం నాకు తెలుసు. నేను నీకు ఎలాంటి మేలు చేకూర్చలేదు.

మొత్తానికి వారు ఇతరులపై చాలా ఉపకారంను చేయునట్టి జాతి అది. కాని హజ్రత్ అబూబకర్ రజిను కాకుండ అక్కడ ఉన్నటు వంటి మిగిలిన అన్సార్‌లు మరియు ముహాజిర్లకు ఆ నాయకుడు ఏదో ఒక విధముగా ఏదో ఒక మేలును చేసి

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

యున్నాడు. అందుకే హజ్రత్ అబూబకర్ రజి కాకుండా మరెవరికి కూడ అతని చేతిని అడ్డుకునేందుకు ధైర్యం రాలేదు. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 20, పుట 484-485) ఈ ఒక్కరిపైనే ఆ నాయకుడి ఏ ఉపకారం లేదు.

మరొక సందర్భములో హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు. " జకాత్ ఎంతటి ముఖ్యమైన విధి అనగా ఎవరైతే జకాత్ చెల్లించరో వారు ఇస్లాంను వీడిన వారగుదురు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి కాలంలో కొందరు జకాత్ చెల్లించుటకు నిరాకరించారు. ఈ క్రమంలో వారు ఇలా అన్నారు. ఖుజ్ మిన్ అమ్వాలిహిం సదఖతన్ తుతహ్హిరు హుం వ తుజక్కీ హిం బిమా వ సల్లి అలైహిం. (తౌబహ్:103) ఈ సూక్తిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆదేశించడం జరిగింది. ఇప్పుడు హుజూర్ (స) లేరు కనుక ఆ ఆదేశాన్ని మరొకరు ఎలా పూర్తి చేయగలరు? అనిఅడిగారు. ఆ మూర్ఖులు జకాత్ సేకరించువారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతినిధి అని అర్థం చేసుకోలేక పోతున్నారు. అందుకే వారు మూర్ఖత్వంతో మేము జకాత్‌ను చెల్లించమని మొండికేస్తున్నారు. ఒకవైపు ప్రజలు జకాత్ చెల్లించుటకు నిరాకరించారు. మరోవైపు విపత్తును సృష్టించసాగారు. సుమారుగా అరబ్ మొత్తం ధర్మభ్రష్టతను ఎంచుకున్నట్లుగా ఉన్నది. చాలా మంది ప్రవక్తుత్వ ప్రకటన చేయువారు తెరపైకి వచ్చారు. నవూజు బిల్లాహ్ ఇస్లాం నామరూపాలు లేకుండా అయిపోతుందనే భావనలు మొదలైనాయి. ఇలాంటి సున్నిత సమయాలలో అనుచరులు హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. ఎవరైతే జకాత్ చెల్లించుటకు నిరాకరిస్తున్నారో వారికి ప్రస్తుతం మినాహాయింపు ఇవ్వండి. హజ్రత్ ఉమర్ రజి వంటి ధైర్యవంతులు కూడ ఇలాంటి సలహానే ఇచ్చారు. వారు రజి ఇలా అన్నారు. నేను ఎంత ధైర్యవంతుడినైన అబూబకర్ రజి అంత ధైర్యవంతుడిని కాను. ఎందుకనగా నేను కూడ ఆ సమయంలో తిరుగుబాటు దారుల పట్ల సున్నితముగా వ్యవహరించండి, ముందుగా అవిశ్వాసుల పని పట్టండి. ఆ తరువాత వీరిని సంస్కరించుకుందాం అని సలహా ఇచ్చాను. కాని అబూబకర్ రజి ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జారి చేసిన ఆదేశాన్ని మార్చేంత ధైర్యం ఇబ్నే ఖుహాఫాకు ఎక్కడిది?. వారు చెల్లించవలసిన జకాత్ మొత్తాన్ని చెల్లించు వరకు నేను వారితో పోరాడుతూనే ఉంటాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో వీరు ఒంటెను కట్టివేయు త్రాడును జకాత్‌గా ఇచ్చినా కూడ " ఇప్పుడు దానిని ఇవ్వనిచో " దానిని ఇచ్చువరకు నేను పోరాడుతూనే ఉంటాను. "

అప్పుడు అనుచరులకు అల్లాహ్ తాలా నియమించిన ఖలీఫాకు ఎంత ధైర్యం, ఎంత సహసం ఉంటుందో అర్థమైంది. చివరికి హజ్రత్ అబూబకర్ రజి వారిని ఓడించారు. వారి నుండి జకాత్‌ను వసూలు చేశారు."

(ఇస్లాహ్‌యే నఫ్స్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 5, పుట 452)

హజ్రత్ అబూబకర్ రజి ఆర్థిక త్యాగాలను గూర్చి కథనాలు ఈ విధముగా గలవు. ఒక రచయిత ఇలా వ్రాసాడు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి విశ్వసించిన నాటికి వారి వద్ద 40వేల దిర్హములు ఉండేవి. ఇవియే గాకుండా వ్యాపార సామాగ్రి, వస్తువులు, ఆస్తులు కూడ వేరుగా ఉన్నాయి. మక్కాలో సాధారణ ముసల్మానులు మరియు పేద ముసల్మానుల పోషణ కోసం వేలాది రూపాయాలను ఖర్చు చేసేవారు. చివరికి వారు రజి ప్రస్థానం చేయునప్పుడు కూడ 5 నుండి 6 వేల దిర్హములను తోడుగా తీసుకవెళ్ళారు. కొన్ని కథనాల దృష్ట్యాచూసినచో వారురజి మిగిలిన ధనంను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవసరాలకు ఖర్చు చేయడం కోసం దాచిపెట్టేవారని తెలుస్తుంది. కావున ప్రస్థాన సమయంలో వారు ఆ నగదు మొత్తాన్ని మదీనాకు తీసుకవెళ్ళారు. ఈ నగదుతోనే వారు ప్రస్థానంలో ప్రయాణ ఖర్చులను గాకుండా ప్రస్థానం తరువాత రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబ సభ్యుల ప్రయాణ ఖర్చుల కోసం ఖర్చు చేశారు. మదీనాలో ముసల్మానుల కోసం కొంత భూమిని కూడ కొనుగోలు చేశారు. (మఖాలాతు సీరతు రచయిత డాక్టర్ ముహమ్మద్ హుమాయూం అబ్బాస్ శంష్, సంపుటి 2, పుట 433-434, మక్తబ ఇస్లామీయ లాహోర్, 2015) (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 128, అబూబకర్ సిద్దీఖ్ వ మిన్ బనీ తైమ్ బిన్ మర్రత బిన్ కఅబ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ అనారోగ్య కారణాల వలన మృతి చెందారో ఆ అనారోగ్య చివరి రోజులలో ఒకసారి బయటికి వచ్చారు. హుజూర్ (స) తల ఒక వస్త్రముతో చుట్టబడి యుండెను. హుజూర్ (స) మెంబర్‌పైకి వచ్చారు. అల్లాహ్ తాలాను ప్రశంసించారు. ఆపై ఇలా ప్రసంగించారు. అబూబకర్ బిన్ అబూ ఖుహాఫాను మించి నాతో తమ ప్రాణాలు, ధనం ద్వారా ఉత్తమముగా వ్యవహరించిన వారు ప్రజలలో మరెవ్వరు కూడ లేరు. (సహి బుఖారి, కితాబు స్సల్వాతు, బాబుల్ ఖువ్వతు వల్ మమర్ ఫిల్ మస్జిద్, కథనము సంఖ్య 467)

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నాకు అబూబకర్ ధనం ద్వారా లభించినంత ప్రయోజనం ఇతరులెవ్వరి ధనం ద్వారా లభించలేదు. కథకుడు ఇలా తెలిపారు. ఈ విషయాన్ని అబూబకర్ రజి వినగానే ఏడ్చినారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! నేను నా ధనము కేవలం మీ కోసం ఉన్నాము. కేవలం మీ కోసమే ఓ రసూలుల్లాహ్! .

(సునన్ ఇబ్నే మాజా, ముఖద్దమా, బాబ్ ఫి ఫజాయిలు స్సహాబ , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ సంఖ్య 94)

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు: " ఒక జిహాద్ సమయంలో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు. నాకు ఒక ఆలోచన వచ్చింది. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఎల్లప్పుడు నన్ను మించిపోతున్నాడు. కాని ఈ రోజు నేను వారిని మించి పోతాను. ఈ ఆలోచనల రాగానే నేను ఇంటికి వెళ్ళాను. నా వద్ద ఉన్న ధనంలో సగం ధనమును తీసుకొని వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో అప్పగించాను. ఆ కాలం ఇస్లాం కొరకు చాలా కష్టమైన కాలం. కాని హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు తన ధనం మొత్తాన్ని తీసుకవచ్చారు. " మొత్తానికి " వారు ఆ ధనాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో అప్పగించారు. " ధనం మొత్తాన్ని " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ ఇంట్లో ఏమైనా వదిలి పెట్టి వచ్చావా? అని అడిగారు. అందుకు వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)ను వదిలి పెట్టి వచ్చాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా అన్నారు. ఆ సమాధానం వినగానే నాకు చాలా సిగ్గు వేసింది. ఈ రోజు నేను ఎంతో ఉత్సాహంతో అబూబకర్ రజిను మించిపోతాను అని భావించాను. కాని ఈ రోజు కూడ అబూబకర్ రజియే నన్ను మించిపోయారు. "

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజి ఇలా తెలిపారు. " హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు తమ ధనం మొత్తాన్ని తీసుకవచ్చినచో మరి ఇంటి వారి కోసం ఏమి మిగిల్చారు? అని ఎవరైన ప్రశ్నించవచ్చును. అందుకు గుర్తుంచు కోవలసిన విషయం ఏమనగా, ఇక్కడ కేవలం ఇంటిలో ఉన్నటు వంటి ధనమును మాత్రమే తీసుకవచ్చారు. నిజానికి వారు వ్యాపారస్తులు. కావున వారు వ్యాపారం కోసం వెచ్చించిన ధనమును తీసుకరాలేరు, అదే విధముగా ఇంటిని విక్రయించి తీసుకరాలేదు. " ( ఫజాయిలుల్ ఖుర్ఆన్, (3), అన్వారుల్ ఉలూమ్, సంపుటి 11, పుట 577)(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 37, పుట 134-135) వారు కేవలం ఇంటిలో ఉన్న సామాగ్రినే తీసుకవచ్చారు.

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజి ఇలా తెలిపారు. " ఈ ఘటన ద్వారా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హుగారి రెండు విశిష్ట లక్షణాలు మనకు తెలుస్తాయి. ఒకటి వారు త్యాగాలలో ముందుండేవారు, రెండవది వారు తమ ధనం మొత్తాన్ని తీసుకవచ్చిన క్రమంలో కూడ అందరి కంటే ముందుగా చేరుకున్నారు. ఎవరైతే కొంచం తీసుకవచ్చారో వారు ఎంత ధనంను ఇంట్లో దాచాలి, ఎంత ధనంను తీసుకవెళ్ళాలి అనే ఆలోచనలోనే ఉన్నారు. కాని హజ్రత్ అబూబకర్ రజి ను గూర్చి వారు రజి ఇతరులపై ఆరోపణలు చేసినట్లుగా ఎక్కడ పేర్కొనలేదు. " మొత్తం ధనాన్ని తీసుకవచ్చారు. కాని అంతేగాని ఆరోపణలు చేయలేదు. అనగా నేను తీసుకవచ్చాను. కాని ఇతరులు తీసుకరాలేదు అని ఎన్నడు అనలేదు.

హజ్రత్ అబూబకర్‌రజి త్యాగం చేసిన తరువాత కూడ నేను అల్లాహ్‌కు చెల్లించవలసినది చాలా ఉన్నది. నేను అల్లాహ్‌కు ఎలాంటి మేలు చేయలేదు, కాని అల్లాహ్ తాలాయే నాకు ఖర్చు భాగ్యాన్ని కల్పించి నాకు మేలు చేశాడు అని అనేవారు. " (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 17, పుట 580)

మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌఊద్‌రజి ఈ అంశంను గూర్చి మరల ఇలా తెలిపారు. ఆర్థిక త్యాగం చేయువారు తమను తామే చూసుకోవాలి. అంతేగాని దాంబికుల వలే వ్యవహరించకూడదు. వారు చందాలు ఇవ్వరు. ఒకవేళ ఇచ్చినచో కొద్దిగానే ఇస్తారు. ఆపై ఫలాన కొద్దిగానే చందా ఇచ్చాడు, ఫలాన ఇవ్వలేదు అని ఆరోపణలు చేస్తుంటారు.

(16వ పేజిలోని 1 వ కాలంలో చదవండి)

# జుమా ప్రసంగము

హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ఉపకారాలు మరియు వారి విశిష్టతల పరంపర కొనసాగుచున్నది. ఈ క్రమంలో వారు ప్రజలందరిలో గొప్పవారిగా మరియు ప్రియమైన వారిగా పరిగణించబడే కొన్ని కథనాలు గలవు. హ్రజత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ అన్‌హుమా గారు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మేము పరస్పరం ఒకరి కంటే మరొకరు గొప్పవారిగా భావించుకునేవారము.

హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజి, హ్రజత్ ఉస్మాన్ రజి, అలీ రజి, తల్హా రజి, సఅద్ రజి ఇబ్నే మస్‌వూద్ రజి, హుజైఫా రజి, సాలం రజి, అబూహురైరహ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ సాయిబ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌రజి, అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి మరియు మహిళలలో హ్రజత్ ఆయిషా రజి, హ్రజత్ హఫ్సా రజి, హ్రజత్ ఉమ్మే సల్మా రజిలు. వీరిలో అధికులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో ఖుర్‌ఆన్ షరీఫ్‌ను కంఠస్థం చేశారు. కొందరు హుజూర్ (స) మృతి చెందిన తరువాత కంఠస్థం చేశారు.

“దైవికముగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో జన్మించినందుకే అల్లాహ్ తాలా అబూబకర్ రజిను కేవలం అబూబకర్ రజిగా తయారు చేయలేదు. దైవికముగా ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జన్మించినందుకే ఉమర్ రజికు ఆ స్థానమును ఇవ్వలేదు. ఉస్మాన్ రజి మరియు అలీ రజిలు కూడ దైవికముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జన్మించి, హుజూర్ (స)కు అల్లులు అయినందుకే వారికి ఆయా స్థానాలను ఇవ్వలేదు. తల్హా మరియు జుబైర్ రజిలు కేవలం హుజూర్ (స) వంశానికి చెందిన వారని, హుజూర్ (స) కాలంలో జన్మించారనే కారణంతో వారికి ఆయా గౌరవాలను అనుగ్రహించలేదు. నిజానికి వారందరు తమ త్యాగాల వలన ఆ స్థాయికి చేరుకున్నారు. వారిత్యాగాలు ఏ మానవుని ఊహకందని విధముగా గలవు. ”

అల్లాహ్ అక్బర్. ఆ ఇరువురు (అబూబకర్ రజి మరియు ఉమర్ రజి)ల సత్యత, స్వచ్ఛతల ప్రామాణికం ఎంత గొప్పదో. వారు ఇరువురు ఎంతో శుభప్రదమైన సమాధి ప్రక్కన సమాధి చేయబడ్డారు. ఒకవేళ మూసా (అ) మరియు ఈసా (అ) లు ప్రాణాలతో ఉన్నచో వారు కోరుకున్న కూడ వారికి ఆ ఆవకాశం దక్కేది కాదు. కాని ఈ స్థానం కేవలం ఆకాంక్షతో లభించ లేదు. కోరిక వలన దక్కలేదు. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క అమితమైన కరుణ వలన మాత్రమే దక్కినది.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 డిసంబర్ 2022, (02 ఫతహ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ఉపకారాలు మరియు వారి విశిష్టతల పరంపర కొనసాగుచున్నది. ఈ క్రమంలో వారు ప్రజలందరిలో గొప్పవారిగా మరియు ప్రియమైన వారిగా పరిగణించబడే కొన్ని కథనాలు గలవు. హ్రజత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ అన్‌హుమా గారు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మేము పరస్పరం ఒకరి కంటే మరొకరు గొప్పవారిగా భావించుకునేవారము. ఇతరుల కంటే ఎవరు గొప్పవారు అని పోటి పడేవారము. అప్పుడు హ్రజత్ అబూబకర్ రజి అందరి కంటే గొప్పవారని గ్రహించాము. ఆ తరువాత హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్, ఆ తరువాత హ్రజత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్‌హుంలు.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఫజల్ అబూబకర్ బఅద న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ సంఖ్య 3655)

హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి గారు ఇలా తెలిపారు: హ్రజత్ ఉమర్ రజి హ్రజత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రజలందరిలో ఓ గొప్పవాడా! హ్రజత్ అబూబకర్ రజిను హ్రజత్ ఉమర్ రజి ఈ విధముగా పొగిడారు. అందుకు హ్రజత్ అబూబకర్ రజి నీవు ఇలా అంటున్నావు. కాని నేను మాత్రం ఉమర్ రజి కాకుండా మరే ఉత్తముడిపైన నేటి వరకు సూర్యుడు ఉదయించలేదు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నాను అని సమాధానం ఇచ్చారు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫి మనాకిబ్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హదీస్ 3684) అనగా అబూబకర్ రజి వెంటనే తమ వినయంను ప్రదర్శించారు. నేను గొప్పవాడిని అని నీవు అంటున్నావు. నిజానికి నేవే గొప్పవాడివి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను.

అబ్దుల్లాహ్ బిన్ షఫీఖ్ ఇలా ఉల్లేఖించారు. నేను హ్రజత్ ఆయిషా రజిను ఇలా అడిగాను. అనుచరులలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత ప్రియమైన వారు ఎవరు? అని అడిగాను. అందుకు వారు హ్రజత్ అబూబకర్ రజి అని సమాధానం ఇచ్చారు. వారి తరువాత ఎవరు? అని అడిగాను. హ్రజత్ ఉమర్ రజి అని సమాధానం ఇచ్చారు. వారి తరువాత ఎవరు? అని అడిగాను. హ్రజత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి అని సమాధానం ఇచ్చారు. వారి తరువాత ఎవరు? అని అడిగాను. అప్పుడు వారు మౌనంగా ఉండిపోయారు.

(సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూబకర్ సిద్దీఖ్ హదీస్ సంఖ్య 3657)

ముహమ్మద్ బిన్ సీరీన్ ఇలా తెలిపారు. హ్రజత్ అబూబకర్ రజి మరియు హ్రజత్ ఉమర్ రజిలను గూర్చి చెడుగా మాట్లాడే వారు అనగా వారి లోపాలను ఎత్తి చూపేవారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానిస్తున్నారని నేను భావించను. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫి మనాఖిబు ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హదీస్ 3685) మరల ఒకరు నేను ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానిస్తున్నాను అని ప్రకటించి, హ్రజత్ అబూబకర్ రజి మరియు హ్రజత్ ఉమర్ రజిలను గూర్చి చెడుగా మాట్లాడినచో వారి ప్రకటన అసత్య ప్రకటన అవుతుంది. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి అభిమానం ఉన్నది. ఎందుకనగా వారు ఇరువురు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా ప్రియమైన వారు.

హ్రజత్ ఆయిజ్ బిన్ అమర్ రజి ఇలా ఉల్లేఖించారు. హ్రజత్ సల్మాన్ రజి, హ్రజత్ సుహైబ్ రజి, హ్రజత్ బిలాల్ రజిలు కొంత మంది మధ్యలో కూర్చున్నారు. అంతలోనే అబూసుఫ్యాన్ వచ్చాడు. అందుకు వారు ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ ఖడ్గములు అల్లాహ్ శత్రువు మెడపై ఇప్పటి వరకు తన లెక్కను పూర్తి చేసుకోలేదు. అనగా ప్రతీకారం తీర్చుకునే విధముగా ప్రతీకారం తీర్చుకోలేదు. కథకుడు ఇలా తెలిపాడు. ఆ మాటలను విన్న హ్రజత్ అబూబకర్ రజి వారితో ఇలా అన్నారు. మీరు ఖురైష్‌ల గొప్ప నాయకున్ని గూర్చి ఇలా

మాట్లాడుతున్నారా?. అబూసుఫ్యాన్ కూడ ఖురైష్‌ల నాయకులలో ఒకరు. అతనితో మేము సరిగ్గా ప్రతీకారం తీర్చుకోలేదని మీరు అంటున్నారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి స్వయముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ (స)కు ఈ విషయాన్ని గూర్చి తెలిపారు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ అబూబకర్ ! బహుశా నీవు వారిని అనగా సల్మాన్, సుహైబ్, బిలాల్‌లను కోపగించుకునేలా చేశావు. ఒకవేళ నీవు వారిని కోపగించుకునేలా చేసినచో నీవు నీ అల్లాహ్‌కు కోపాన్ని తెప్పించినట్లుగా భావించుకొనుము. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఆ ముగ్గురు వ్యక్తుల వద్దకు వెళ్ళి వారితో ఇలా అన్నారు. ఓ నా ప్రియమైన సోదరులారా! మీరు నన్ను కోపగించుకుంటున్నారా?. ఎంతో క్షమాగుణ విధానంలో అడిగారు. అందుకు వారు లేదు లేదు అలాంటి విషయం ఏదియు లేదు, ఓ మా మిత్రుడా! అల్లాహ్ మిమ్ములను క్షమించు గాకా! అని అన్నారు. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిల్ స్సహాబ, బాబ్ మిన్ ఫజాయిలు సల్మాన్, బిలాల్, సుహైబ్ రజియల్లాహ్ అన్‌హుం హదీస్ సంఖ్య 6412) మొత్తానికి ఇక్కడ కూడ హజ్రత్ అబూబకర్ రజిగారి వినయంను గూర్చి ప్రస్తావన గలదు.

హజ్రత్ అబూబకర్ రజి బానిసత్వం నుండి విడిపించిన వారైనను వారు రజి వారి వద్దకు వచ్చేవారు. వారిని క్షమించమని కోరేవారు. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు మరియు విధేయతను గూర్చి ఎంతటి ప్రామాణికం ఉన్నది కూడ తెలుస్తుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం నీవు వారిని బాధించావు. అని అన్నారు. అంతేగాని వారిని క్షమాపణ అడుగుమని అదేశించలేదు. అయినా కూడ హజ్రత్ అబూబకర్ రజి వెంటనే వెళ్ళి వారిని క్షమాపణ కోరినారు. ఈ ఘటనను గూర్చి వివరిస్తూ విశ్లేషణలో ఈ విధముగా వ్రాసారు. ఈ ఘటన హుదైబియ్యా ఒప్పంద సమయంలో యుద్ధాన్ని ముగించాలనే ఒప్పందం చేసుకున్న తరువాత చోటు చేసుకుంది. అప్పటి వరకు అబూ సుఫ్యాన్ ఇంకా ముసల్మానుడు కాలేదు. ఆ సమయంలో ముసల్మానులు మనం ఎందుకుఈ ఒప్పందానికి ముందే అతనిని చంపలేక పోయాము అని ఆలోచించారు.

(సహి ముస్లిం, బష్షరఅ న్నూవీ, భాగం 16, పుట 96, ముఅస్ససతు ఖర్తబతు 1991)

ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేయు అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు కూడ చారిత్రాత్మక విషయాలను తెలిపారు. వారు ఇలా తెలిపారు. “ అబూ ఉబైదహ్ రజి ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముహాజిర్ అనుచరులలో ఈ క్రింది అనుచరులు ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేసినట్లు గలదు. హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, అలీ రజి, తల్హా రజి, సఅద్ రజి ఇబ్నే మస్‌వూద్ రజి, హుజైఫా రజి, సాలం రజి, అబూహురైరహ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ సాయిబ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌రజి, అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి మరియు మహిళలలో హజ్రత్ ఆయిషా రజి, హజ్రత్ హఫ్సా రజి, హజ్రత్ ఉమ్మే సల్మా రజిలు. వీరిలో అధికులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో ఖుర్‌ఆన్ షరీఫ్‌ను కంఠస్థం చేశారు. కొందరు హుజూర్ (స) మృతి చెందిన తరువాత కంఠస్థం చేశారు.

(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్ , అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 429-430)

సాని ఇస్‌నైన్‌ను గూర్చి హజ్రత్ అబూబకర్ రజి గారి స్వీయ కథనము ఇలా గలదు. హజ్రత్ అనస్ రజి హజ్రత్ అబూబకర్‌రజిను ఆధారం చేసుకొని ఇలా తెలిపారు. వారు ఇలా తెలిపారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాను. ఆ సమయంలో నేను గుహలో ఉన్నాను. (అనగా హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు గుహలో ఉన్నప్పుడు జరిగిన సంఘటన ఇది) ఒకవేళ వారిలో ఎవరైన తమ కాళ్ళ క్రిందికి త్రొంగి చూసినచో (అనగా బయట నిలబడిన అవిశ్వాసులు ఒకవేళ క్రిందికి చూసినచో ) మనం తప్పకుండా కనిపిస్తాము. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాఅన్నారు. అబూబకర్ ఆ ఇద్దరు వ్యక్తులకు తోడు మూడవ వ్యక్తిగా అల్లాహ్ ఉన్నప్పుడు నీవు ఏమి ఆలోచిస్తున్నావు.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ స్సహాబు న్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం. బాబ్ మనాఖిబుల్ ముహాజిరీన్ వ ఫజలుహుం. హదీస్ సంఖ్య 3653) ఇది బుఖారి కథనము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. “ (హజ్రత్ ) అబూబకర్ సిద్దీఖ్ రజి గారి ఉపకారాలు మరియు ప్రత్యేకమైన విశిష్టతలలోని ఒక విశేషం ఏమిటనగా, ప్రస్థాన ప్రయాణంలో వారిని తమ తోటి ప్రయాణికునిగా ఎన్నుకున్నారు. అంతేగాకా మానవ జాతిలోనే అత్యంత ఉత్తములైన ” అనగా ఆం హజ్రత్ “ ( సల్లల్లాహు అలైహి వసల్లం) వారి కష్టాలలో పాలు పంచుకున్నారు. వారు కష్టాల ప్రారంభ కాలం నుండే హుజూర్ (స) కొరకు ప్రత్యేకమైన అభిమానిగా ఉన్నారు. ” అనగా ప్రత్యేకమైన మిత్రుడిగా ఉన్నారు. “ తద్వారా అల్లాహ్ తాలా ప్రియ నేస్తం తో ప్రత్యేకమైన ఒక అనుబంధం ఏర్పతుంది. ఇందులోని ఆంతర్యమేమనగా, సిద్దీఖే అక్బర్ రజి అనుచరులందరిలోనే ఎక్కువ ధైర్యవంతులు, ధర్మనిష్ఠాపరులు, అందరి కంటే ఎక్కువ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రియమైనవారు. ఉత్తమ పురుషులు, ఈ సృష్టికి నాయకులైన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమైనవారని అల్లాహ్ తాలాకు బాగుగాతెలుసు. వారు రజి ” అనగా హజ్రత్ అబూబకర్ రజి “ ప్రారంభ కాలం నుండే హుజూర్ (స) ఆర్థిక పరంగా సహాయాన్ని అందించేవారు. హుజూర్ (స) గారి ముఖ్య కార్యక్రమాలను పూర్తి చేసేవారు. ఈ విధముగా అల్లాహ్ తాలా కష్టాల కాలంలో, బాధతప్త పరిస్థితులలో కూడ తమ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు వారు రజి ద్వారా మనశ్శాంతిని కల్పించారు. అంతేగాకా సిద్దీఖ్ అనే పేరును పరిశుద్ధ ప్రవక్త (స)కు సామీప్యంనకు ప్రత్యేకించాడు. అల్లాహ్ తాలా యే వారికి సానియస్‌నైన్ అనే గౌరవమైన భిరుదునిచ్చాడు. తమ అత్యంత ప్రత్యేకమైన దాసులుగా ఎన్నుకున్నాడు. ” (సిర్రుల్ ఖిలాఫా, అనువాదం, పుట 59-60, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 338-339)

ముస్లిమేతర రచయితలు కూడ హజ్రత్ అబూబకర్ రజిను కొనియాడారు. 20వ శతాబ్దానికి చెందిన అల్ జీరియాకు చెందిన ఒక రచయిత ఆంద్రే సర్వేరియర్ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హును గూర్చి ఇలా వ్రాసారు. అబూబకర్ రజి సాధారణ స్వభావం గలవారు. అసాధారణమైన ప్రగతిని సాధించిన తరువాత కూడ వారు ఎంతో సాధరణమైన జీవితాన్ని గడిపేవారు. వారు మృతి చెందునాటికి వారు తమ వారసత్వం గా ఒక మాసిపోయిన జత దుస్తువులు, ఒక బానిసను, ఒక ఒంటెను వీడిపోయారు. వారు రజి మదీనా ప్రజల హృదయాలలో చెరుగని స్థానాన్ని దక్కించుకున్నవారు. వారిలో ఉన్నటు వంటి ప్రత్యేకత ఏమిటనగా వారిలో సహనం అధికముగా ఉండేది. మరల ఇలా వ్రాసారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విశిష్ట గుణం ద్వారా విజయాన్ని సాధించారో , వారి శత్రువులను జయించుటకు సఫలతను ఇచ్చినదో ఆ గుణమే హజ్రత్ అబూబకర్ రజి లో కూడ గలదు. ఆ ప్రత్యేక లక్షణమేమనగా, చెరుగని పటిష్టమైన విశ్వాసం. , గట్టి నమ్మకం. అబూబకర్ సరైన చోట సరైన వ్యక్తిగా ఉండేవారు. మరల ఇలా వ్రాసారు. ఆ పవిత్రమైన, పరిశుద్ధులైన మానవుడు నలువైపుల తిరుగుబాటు కొనసాగిన తన సిద్ధాంతాన్నే అమలు పరిచారు. వారు తమ విశ్వాసభరితమైన అకుంటిత దీక్షతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి లక్ష్యాన్ని పున: ప్రారంభించారు. (ఇస్లాం మరియు సైకాలజీ ఆఫ్ దా ముస్లిం రచయిత ఆంద్రే సర్వేయర్ పుట 51)

మరల ఒక బ్రిటన్‌కు చెందిన రచయిత జేజేసాండర్స్ గారు ఇలా వ్రాసారు. మొదటి ఖలీఫా గారి జ్ఞాపకం ముసల్మానులలో ఎల్లప్పుడు ఒక పూర్తి విధేయత గలవారిగా, ప్రేమాభిమానాలు గల వ్యక్తిగా మిగిలిపోయారు. అతి భయంకరమైన తూఫాన్ కూడ వారి సుస్థిరమైన సహన స్వభావాన్ని కదలించలేక పోయింది.

వారి కాలం తక్కువగానే ఉన్నప్పటికి ఆ కాలంలోనే వారు ఎన్నో గొప్ప

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

విజయాలను సాధించారు. వారు స్వభావ రీత్యా మరియు నిలకడ, పటిష్టత రీత్యా ధర్మభ్రష్టులను అదుపు చేసి అరబ్ జాతిని మరల ఇస్లాం పరిధిలోకి తీసుకవచ్చారు. వారి ముందు చూపు ప్రణాళికలు సిరియా పట్ల వారి సంకల్పాలు అరబ్ ప్రపంచ సామ్రాజ్యానికి పునాదులు వేశాయి. (ఏ హిస్టోరి ఆఫ్ మేడిఈవల్ ఇస్లాం. రచయిత జేజే సాండర్స్ పుట 44-45 లండన్ 2002)

మరల మరొక ఆంగ్ల రచయిత హెచ్ జీ వెల్స్ ఇలా వ్రాసారు: ఇస్లామీయ సామ్రాజ్యంనకు అసలు పునాదులను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ఎక్కువగా అబూబకర్ రజి వేశారు. నిజానికి వారు రజి హుజూర్ (స) గారి మిత్రులు, సహాయకులు. ఇతడు ఇక్కడ అతిశేయోక్తిగా వ్రాసాడు. మొత్తానికి అతడు ఇలా వ్రాసాడు. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చంచల స్వభావరీత్య ప్రారంభ ఇస్లాం యొక్క మేథస్సు మరియు రూపం అయినచో (అల్ అయాజ్ బిల్లాహ్, నవూజ్ బిల్లాహ్) అబూబకర్ ఆ రూపానికి తెలివి మరియు పట్టుదల వంటివారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఎప్పుడైన చలించినచో అబూబకర్ రజివారికి ధైర్యాన్ని నిచ్చేవారు. మొత్తానికి అతడు ఇష్టము వచ్చినట్లుగా వ్రాసాడు. ఇందులో ఎలాంటి సత్యత లేదు. పనికి రాని రాతలు వ్రాసాడు. కాని దీని తరువాత అతడు వ్రాసిన విషయాలు ఇలా గలవు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అబూబకర్ రజి హుజూర్ (స) గారి ప్రథమ ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. పర్వతాలను సైతం చలింపజేయు విశ్వాసంతో వారు ఎంతో సాధారణముగా, అర్థవంతముగా మూడు నుండి నాలుగు వేలతో కూడిన చిన్న చిన్న అరబ్ సైన్యంతో ప్రపంచం మొత్తాన్ని అల్లాహ్ పాదాల చెంతకు చేర్చు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

(ఏ సార్ట్ హిస్టోరి అఫ్ దా వర్ల్డ్ రచయిత హెచ్‌జి వెల్స్ పుట 76)

మొత్తానికి నేను తెల్పినట్లుగా రచయితలు హజ్రత్ అబూబకర్ రజి గారి కొన్ని విశిష్టతలను గూర్చి ప్రస్తావించారు. ఆ విశిష్టతలు ఖచ్చితముగా వారి రజిలో ఉన్నాయి. కాని వీరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అత్యున్నతమైన ప్రవక్తుత్వ స్థానము యొక్క వాస్తవికత పట్ల సరైన అవగాహన లేకపోవడం వలన హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజిను పొగుడుతున్న క్రమంలో కొంత మేరకు అధిక పొగడ్తలతో ముంతెచ్చారు. అది ఏ విధముగాను సరైన పద్దతి కాదు. నిజానికి హజ్రత్ ఉమర్ రజి అయినా హజ్రత్ అబూబకర్ రజి అయినా వీరు తమ ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల పూర్తి విధేయతను ప్రదర్శించారు, అనుసరించారు. అభిమానించారు.

వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విజ్ఞానం కారు. కేవలం సేవకుల రూపంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కొరకు చేతులు మరియు కాళ్ళను పోలినవారు. అదే విధముగా ఇస్లాం ధర్మం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మేథస్సు లేదా కర్తవ్యం పేరు కాదు. అతడు అలా వ్రాసాడు. ఇస్లాం యొక్క మేదస్సు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అని వ్రాసాడు. నిజానికి ఈ ధర్మం అల్లాహ్ తాలా యొక్క మార్గదర్శకంలో, దైవవాణి ద్వారా ఒక సంపూర్ణమైన, ఒక పరిపూర్ణమైన ధర్మశాస్త్రము పేరుయే ఇస్లాం ధర్మం. ఏ ఆందోళన, ఏ చింతన సమయంలో కూడ హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ధైర్యాన్ని నింపలేదు. మొదటి విషయమేమనగా ప్రజలందరిలోనే ధైర్యవంతులు, యుద్ధ వీరులు అయినా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితం మొత్తాన్ని చూసిన మనకు ఎక్కడ కూడ హుజూర్ (స) భయపడినట్లుగాని, చింతించినట్లు గాని కనిపించదు. ఒకవేళ ఏదైన చింతించు సమయం ఎదురైనచో సర్వశక్తి వంతుడైనా అల్లాహ్‌యే హుజూర్ (స)కు ధైర్యాన్నిచ్చేవాడు. ఈ రచయిత మాత్రం హుజూర్ (స)కు అబూబకర్ రజి ధైర్యాన్నిచ్చేవారని వ్రాసాడు. వాస్తవం ఇందుకు పూర్తి భిన్నముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి జీవితంలో ఏదేని సమస్య వచ్చినా, ఏ విషయంలోనైన అందోళన కల్గిన కూడ ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ధైర్యాన్ని నింపారు. ప్రస్తాన సమయంలో హజ్రత్ అబూబకర్ రజి తీవ్ర భయాందోళనకు గురైనారు. భయపడ్డారు. నిజానికి ఆ భయం కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఉన్నటు వంటి ప్రేమ వలనే. అయినా కూడ హజ్రత్ అబూబకర్ రజికు కల్గిన ఆ భయాందోళన సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారికి ధైర్యాన్నిచ్చారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. లా తహ్‌జన్ ఇన్నల్లాహ మఅనా (తౌబఅ:40) ఓ అబూబకర్ రజి! నీవు భయపడకుము. మనకు తోడుగా అల్లాహ్ తాలా ఉన్నాడు. మొత్తానికి ఇంతకు ముందే నేను ఈ విషయాన్ని తెలిపాను. హజ్రత్ అబూబకర్ రజి స్వయముగా ఈ విషయాన్ని తెలిపారు. నేను భయభ్రాంతులకు గురైనప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ధైర్యాన్నిచ్చారు. ఈ ఒక్క ఘటనయే హుజూర్ (స) గారి సంకల్పసిద్ధి, దైవం పట్ల గల నమ్మకంను తెలియజేస్తుంది. అంతేగాకా అల్లాహ్ యొక్క సత్య ప్రవక్త అని తెల్పుటకు కూడ స్పష్టమైన ఆధారం. కాని ఈ తెలివి లేని మూర్ఖులు ఒకవేళ ఏదేని ఒక సత్యవిషయాన్ని తప్పని పరిస్థితులలో అంగీకరించ వలసి వచ్చినచో మధ్యలో ఎక్కడో ఒకచోట ఎంతో కొంత చెడను తప్పకుండా కలుపుటకు ప్రయత్నిస్తారు.

మరల బ్రిటన్‌కు చెందిన విమర్శకుడు టి. డబ్యు అర్నోల్డ్ ఇలా వ్రాసాడు. వారు (అబూబకర్ రజి) ఒక సంపన్నకుటుంబానికి చెందినవారు. ఉత్తమమైన సుగుణాలు, తమ మేథస్సు, శక్తి సామర్థ్యాల వలన వారి ప్రాంతీయ ప్రజలు వారిని చాలా గౌరవించేవారు. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారు తమ సంపదలోని అధిక భాగాన్ని ముసల్మాను బానిసలను కొనుగోలు చేయుటకు ఖర్చు చేశారు. వారిని మక్కావారు వారి ప్రియతమ నాయకులైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనలను విశ్వసించడం వలన చిత్రహింసలకు గురిచేసేవారు.

(దా ప్రీచింగ్ ఆఫ్ ఇస్లాం రచయిత టి డబ్యు అర్నొల్డ్ పుట 10 ఆర్చిబ్లెడ్ కాన్‌స్టబల్ ఆండ్ కో 1896)

మరల స్కాట్ లాండ్‌కు చెందిన మరొక విమర్శకుడు మరియు బ్రిటిష్ ఇండియాకు చెందిన వాయువ్య ప్రాంత రాష్ట్రాల లెఫ్టినెంట్ గవర్నర్ సర్ విలియం ముయూర్ కూడ ఈ విధముగా వ్రాసాడు: హజ్రత్ అబూబకర్ రజి గారి పరిపాలన కాలం చిన్నదే అయినప్పటికి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఇస్లాం అబూబకర్ రజిను మించి మరెవరికి కృతజ్ఞత తెలుపదు. అనగా ముహమ్మద్ స తరువాత అబూబకర్ రజి ఇస్లాంకు ఎక్కువ సేవ చేశారు. మరెవరు కూడ అంతగా చేయలేదు. (దా ఖిలాఫత్ ఇట్స్ రైస్, డిక్లేయిన్ అండ్ ఫాల్ బై సర్ విలియం ముయూర్ పుట 86 దా రిలిజియస్ ట్రాక్ట్ సొసైటి 1892)

హజ్రత్ అబూబకర్ రజిగారి సద్గుణాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు. " గొప్ప గొప్ప చక్రవర్తులందరు అబూబకర్ రజి మరియు ఉమర్ రజి మరియు అబూహురైరహ్ రజి గార్ల పేరును ఉచ్చరిస్తున్నప్పుడు రజియల్లాహ్ అన్‌హు పలకడం నిజం కాదా?. వారికి సేవ చేసుకోను భాగ్యం తమకు లభించినచో ఎంత బాగుండును అని అనుకునేవారు. అలాంటప్పుడు అబూబకర్ రజి, ఉమర్ రజి, అబూహురైరహ్ రజిలు సాధారణమైన జీవితాన్ని జీవించి నష్టపోయారని ఎవరు అనగలరు?. నిస్సందేహముగా వారు ప్రాపంచిక పరంగా తమపై ఒక మరణాన్ని స్వీకరించారు. కాని ఆ మరణమే వారి జీవితంగా మారిపోయింది. ఇక ఏ శక్తి కూడ వారిని చంపలేదు. వారు ప్రళయ దినము వరకు సజీవంగానే ఉంటారు. "

(కృతజ్ఞతలు మరియు తప్పని సరి ప్రకటనలు, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 2, పుట 74)

మరల ఇలా తెలిపారు: "దైవికముగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో జన్మించినందుకే అల్లాహ్ తాలా అబూబకర్ రజిను కేవలం అబూబకర్ రజిగా తయారు చేయలేదు. దైవికముగా ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జన్మించినందుకే ఉమర్ రజికు ఆ స్థానమును ఇవ్వలేదు. ఉస్మాన్ రజి మరియు అలీ రజిలు కూడ దైవికముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జన్మించి, హుజూర్ (స)కు అల్లులు అయినందుకే వారికి ఆయా స్థానాలను ఇవ్వలేదు. తల్హా మరియు జుబైర్ రజిలు కేవలం హుజూర్ (స) వంశానికి చెందిన వారని, హుజూర్ (స) కాలంలో జన్మించారనే కారణంతో వారికి ఆయా గౌరవాలను అనుగ్రహించలేదు. నిజానికి వారందరు తమ త్యాగాల వలన ఆ స్థాయికి చేరుకున్నారు. వారిత్యాగాలు ఏ మానవుని ఊహకందని విధముగా గలవు. "

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 26, పుట 384-385)

ఈ త్యాగాలే మానవునికి ఉన్నతమైన స్థాయిని చేకూర్చుతాయి.

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక చోట ఇలా తెలిపారు. " హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి పట్ల మనకు ఎంతటి గౌరవం ఉన్నదో ఆ గౌరవం వారి సంతానం వలన కల్గిందని ఎవరైనా చెప్పగలరా?. మనలో చాలా మందికి అసలు హజ్రత్ అబూబకర్ రజి గారి వంశం ఎక్కడి వరకు కొనసాగింది అనే విషయమే తెలియదు. వారి వంశానికి చెందిన పరిస్థితులు ఎక్కడ పొందుపర్చబడలేదు. నేడు చాలా మంది తమకు తాముగా హజ్రత్ అబూబకర్ రజి వంశానికి చెందిన వారమని చెప్పుకుంటూ తమ పేరుకు సిద్దీఖీ అని

పెట్టుకుంటున్నారు. కాని వారితో మీరు నిజంగా సిద్దీఖీ వారేనని, మీ వంశపు వృక్షము హజ్రత్ అబూబకర్ రజి వరకు చేరుకుందని ప్రమాణం చేయండి అని వారితో అన్నప్పుడు వారు అందుకు ఏ మాత్రం ప్రమాణం చేయుటకు ముందుకురారు. ఒకవేళ వారు ప్రమాణం చేసిన కూడ మనం వారు అబద్ధం పలుకుచున్నారు, వీరికి విశ్వాసమే లేదు అనియే అంటాము. అందుకు కారణం ఏమిటనగా, హజ్రత్ అబూబకర్ రజి గారి వంశానికి చెందిన చరిత్ర భద్రపర్చడలేదు. నేడు ఎవరైన తనకు తాను ఆ వంశానికి చెందిన వాడను అని చెప్పుకోవడానికి ఏ ఆధారం లేదు. కావున మనం హజ్రత్ అబూబకర్ రజిను వారి వంశీయులు చాలా గొప్ప గొప్ప పనులు చేశారనే ఉద్దేశంతో గౌరవించడం లేదు. హజ్రత్ ఉమర్ రజి గారి వంశీయులు చాలా గొప్ప గొప్ప స్థానాన్ని చేరుకున్నారని మనం హజ్రత్ ఉమర్ రజిను గౌరవించడం లేదు. హజ్రత్ ఉస్మాన్ రజి గారి వంశీయులు ఆదర్శవంతమైన సత్కార్యములు చేశారని మనం ఉస్మాన్ రజిను గౌరవించడం లేదు. హజ్రత్ అలీ రజి గారి వంశీయులలో ప్రత్యేక గుణగణాలు ఉన్నాయని మనం హజ్రత్ అలీ రజిను గౌరవించడం లేదు. (హజ్రత్ అలీ రజి గారి వంశం నేటికి కొనసాగుతున్నది. కాని వారి వంశం కొనసాగుచున్నందున మనం అలీ రజిను గౌరవించడం లేదు) అదే విధముగా అనుచరులందరి విషయానికి వచ్చినచో వారి వారి వంశీయుల వలన వారిని గుర్తుంచుకోవడం లేదు. కావున వాస్తవం ఏమిటనగా వారిని వారి వ్యక్తిగతమైన త్యాగాల కారణంగా మనం వారిని గుర్తుంచుంటున్నాము, వారిని గౌరవించు కుంటున్నాము. " (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 27, పుట 657)

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజిను చూడండి!. వారు రజి మక్కాకు చెందిన ఒక సాధారణ వ్యాపారస్థులు. ఒకవేళ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించనిచో మరియు మక్కా చరిత్రను చరిత్రకారులు వ్రాస్తున్నచో వారు హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి వీరు అరబ్‌కు చెందిన ఒక నిజాయితి పరులైన వ్యాపారులు అని, మంచి తనంగల వారని మాత్రమే వ్రాసేవారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించడం వలన అబూబకర్ రజికు ఎంత గొప్ప గౌరవం లభించింది అనగా నేడు ప్రపంచం మొత్తం వారిని గౌరవపూర్వముగా, మర్యాదపూర్వకముగా వారి పేరును ఉచ్చరిస్తుంది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ముసల్మానులు హజ్రత్ అబూబకర్ రజిను తమ ఖలీఫాగా, తమ చక్రవర్తిగా ఎన్నుకున్నారు. ఈ వార్త మక్కాకు కూడ చేరింది. ఒక సమావేశంలో చాలా మంది కూర్చొని ఉన్నారు. వారిలో హజ్రత్ అబూబకర్ రజి గారి తండ్రి అబూ ఖుహాఫా కూడ కూర్చొని ఉన్నారు. ఎప్పుడైతే వారు అబూబకర్ చేతిపై ప్రజలు బైఅత్ చేశారు అని విన్నారో అప్పుడు వారు ఆ విషయాన్ని స్వీకరించుటకు సిద్ధంగా లేకపోయారు. వారు సమాచారం అందించునట్టి రాయబారిని నీవు ఏ అబూబకర్ ను గూర్చి మాట్లాడుచున్నావు? అని అడిగారు. అందుకు అతడు ఏ అబూబకర్ కాదు. నీ కుమారుడైన అబూబకర్‌యే అని సమాధానం ఇచ్చాడు. వారు " అనగా హజ్రత్ అబూబకర్ రజి గారి తండ్రి అబూ ఖుహాఫా గారు " అరబ్‌కు చెందిన ఒక్కొక్క తెగవారి పేరు పలుకుతూ వీరు కూడ అబూబకర్ రజిచేతిపై బైఅత్ చేశారా? అని అడుగువచ్చారు. " మరల ఇలా అడిగారు. ఈ పెద్ద పెద్ద తెగలవారుకూడ అబూబకర్ రజి బైఅత్ చేశారా? అని అడిగారు. ఒక్కొక్కరి పేరును తీసుకుంటూ అడిగారు. " అందుకు ఆ రాయబారి అవును అందరు ఏకాభిప్రాయంతోనే అబూబకర్ రజిను తమ ఖలీఫాగా, తమ రాజుగా ఎన్నుకున్నారు అని సమాధానం ఇవ్వగా అబూ ఖుహాఫా నిరభ్యంతరంగా అష్హదు అన్ ల్లాఇలాహా ఇల్లల్లాహు వ హదహు లా షరీ లహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలులుహూ అని పలికారు. అనగా అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవం లేదని నేను సాక్ష్యమిస్తున్నాను. అదే విధముగా ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క సందేశహరుడని కూడ నేను సాక్ష్యమిస్తున్నాను. " మరల ఇలా తెలిపారు. " నిజానికి వారు చాలా ఆలస్యముగా ఇస్లాంను స్వీకరించారు. " అబూ ఖుహాఫా మక్కా విజయం తరువాత బహుశా అంతకు కొన్ని రోజుల ముందే ఇస్లాంను స్వీకరించారు. " వారు ఈ కలిమను చదివారు. అలా వారు రెండవ సారి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వానికి సాక్ష్యమిచ్చారు. అందుకే హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఖలీఫాగా ఎన్నుకోబడడంతోనే వారి కన్నులు తెరుచున్నాయి. ఇది ఇస్లాం సత్యతకు ఒక గొప్ప సత్యనిదర్శనముగా భావించారు. లేనిచో నా కుమారుడి చేతిపై అరబ్ మొత్తం బైఅత్ చేసి ఏకమయ్యే స్థాయి నాకుమారుడికి ఎక్కడిది అని ఆలోచించారు. " (తఫ్సీరే కబీర్, సంపుటి 6, పుట 205-206).

మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు: " హజ్రత్ అబూబకర్ రజిను చూడండి! వారు ఇస్లాంను స్వీకరించినప్పుడు ప్రజలు మక్కాకు చెందిన ఒక నాయకుడు తన గౌరవాన్ని కోల్పోయాడు అని అనేవారు. కాని ఇస్లాం కంటే పూర్వం వారికి ఉన్నటువంటి గౌరవం ఎంతది?. రెండు వందల మంది లేదా మూడు వందల మంది వారి పేరును గౌరవంగా పలికేవారు కావచ్చును. కాని ఇస్లాం శుభముల వలన అల్లాహ్ తాలా వారికి ఖిలాఫత్‌ను మరియు చక్రవర్తిత్వపు శుభములను అనుగ్రహించాడు. వారికి ప్రపంచ వ్యాప్తముగా శాశ్వితమైన గౌరవాన్ని, చెరిగిపోని ఒక కీర్తికి రాజును చేశాడు. ఒక తెగకు చెందిన నాయకుడు ఎక్కడా?. ముసల్మానులందరికి ఖలీఫా ఎక్కడా?. అరబ్ దేశాలన్నింటికి చక్రవర్తి స్థానం ఎక్కడా?. వారు రజి ఈరాన్ మరియు రోమన్ సామ్రాజ్యములతో పోటి పడి వాటిని కూడ ఓడించారు. " (తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 87)

మరొక చోట వారు రజి ఇలా తెల్పినారు. " చూడండి చక్రవర్తిత్వం కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పాదాలకే పరిమితం కాకుండా హుజూర్ (స) గారి సేవకుల పాదాల చెంతకు కూడ చేరవచ్చింది. కాని హుజూర్ (స) చక్రవర్తి కాకముందు కూడ చక్రవర్తిగా కావాలని కోరుకోలేదు. హుజూర్ (స) చక్రవర్తి అయినా తరువాత కూడ చక్రవర్తిత్వాన్ని కోరుకోలేదు. హజ్రత్ అబూబకర్ రజి కూడ చక్రవర్తిని కావాలని కోరుకోలేదు, హజ్రత్ ఉమర్ రజి కూడ చక్రవర్తిని కావాలని కోరుకోలేదు. ఒక విధముగా చెప్పదలచినచో వారిలో చక్రవర్తికి ఉండే లక్షణాలే లేవు. అయినా కూడ వారు ప్రపంచంలోనే ఎంతో గొప్ప చక్రవర్తులుగా పరిపాలన చేశారు. చరిత్రలో వారికి ఉదాహరణయే లేదు. వారి స్వభావాలు సాధారణమైనవి. వారి భేటీలు సాధారణమైనవి. వారు ఆతిథ్య మర్యాదలు ఎంతగా చేసేవారనగా వారు చక్రవర్తులు అని తెలుసుకోలేక పోయేవారు. వారిలో ఏ ఒక్కరు కూడ ఇది నా సామ్రాజ్యం, నేను చక్రవర్తిని అని అనలేదు. వారిలో ఏ ఒక్కరు కూడ తమ చక్రవర్తిత్వంను ప్రదర్శించాలని ఆశించలేదు, ఆకాంక్షను వ్యక్తపర్చలేదు. నిజానికి ఎవరైతే అల్లాహ్ వారలు అవుతారో ప్రపంచమే వారి చెంతకు చేరుతుంది. చక్రవర్తుల ద్వారా వారికి సహాయం అందుతుందని ప్రజలు భావిస్తుంటారు. కాని ఎవరైతే అల్లాహ్‌కు అంకితమైపోతారో , వారు చక్రవర్తులుగా భావించబడుతారు. వారికి ఆ సేవ వలనే గౌరవం దక్కుతుంది."

( అల్లాహ్ తాలా సే సచ్చా అవుర్ హఖీఖీ తఅల్లుఖ్ ఖాయిమ్ కర్నే మే హి హమారి కామియాబి హై. అన్వారుల్‌ఉలూమ్, సంపుటి 21, పుట 99)

మరొకచోట వారు రజి ఇలా వ్రాసారు: " చూడండి! అబూబకర్ రజి చక్రవర్తిగా కొనసాగారు. కాని వారి తండ్రి మాత్రం వారు రజి చక్రవర్తి కావడం అసాధ్యం అని భావించేవారు. ఎందుకనగా వారికి చక్రవర్తిత్వం అల్లాహ్ తాలా వైపు నుండి లభించింది. అందుకు భిన్నముగా చూసినచో తైమూర్ కూడ ఒక గొప్ప చక్రవర్తియే. కాని అతడు తన ప్రాపంచిక ఎత్తుగడల వలన చక్రవర్తి అయినాడు. నెపోలియన్‌కూడ చాలా గొప్ప చక్రవర్తి. కాని అతడు కూడ తన కృషి మరియు ప్రాపంచిక వ్యూహాల వలనే చక్రవర్తి అయినాడు. నాదిర్‌షా కూడ చాలా గొప్ప చక్రవర్తి. కాని అతనికి కూడ ఆ చక్రవర్తిత్వం అతని స్వీయ ప్రయత్నాల వలన, ప్రాపంచిక ఎత్తుగడల వలన చేజిక్కింది. మొత్తానికి చక్రవర్తిత్వం అందరికి దక్కింది. కాని మనం తైమూర్‌కు ప్రజల వలన రాజరికం లభించింది అని అనగలమా?. కాని అబూబకర్ రజికు మాత్రం అల్లాహ్ తాలా వలనే రాజరికం లభించింది. నెపోలియన్‌కు ప్రాపంచిక వ్యూహాల వలన రాజరికం లభించింది. కాని హజ్రత్ ఉమర్ రజికు అల్లాహ్ తాలా వలన రాజరికం లభించింది. చెంగేజ్ ఖాన్‌కు రాజరికం ప్రాపంచిక వ్యవహారాల వలన లభించిందని అంటాము. కాని హజ్రత్ ఉస్మాన్ రజికు మాత్రం రాజరికం అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. నాదిర్ షాకు ప్రాపంచిక ఎత్తుగడల వలనే రాజరికం దక్కింది అని మనం అంటాము. కాని హజ్రత్ అలీ రజికు మాత్రం రాజరికం అల్లాహ్ తాలా అనుగ్రహంవలనే లభించింది.

మొత్తానికి చక్రవర్తిత్వం అందరికి లభించింది. ప్రాపంచిక పరమైన రాజుల అధికారం, ప్రభావం కొనసాగింది. వారి చట్టాలు కూడ కొనసాగాయి. మరియు ఖలీఫాల వి కూడ కొనసాగాయి. ఒక విధముగా చెప్పదలచినచో వారి చట్టాలు అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్ రజి, అలీ రజిల కంటే ఎక్కువగా కొనసాగేవి. కాని వీరు మాత్రం అల్లాహ్ తాలా వైపు నుండి చక్రవర్తులుగా కొనసాగారు. " అనగా ఈ నలుగురు. " వారు మాత్రం ప్రజల సహకారంతో చక్రవర్తులైనారు. " ప్రాపంచిక రాజులు. " కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా ఏ వ్యక్తి అయినా ఏదేని ప్రత్యేక కార్యక్రమమును ప్రారంభిస్తున్నప్పుడు బిస్మిల్లాహ్ పఠించరో" ఇక్కడ వారు రజి బిస్మిల్లాహ్ యొక్క శుభములను గూర్చి తెల్పుచున్నారు.

" వారికి శుభములు లభించవు. అంతమాత్రమున వారు తమ లక్ష్యములో విఫలురు అవుతారని అర్థం కాదు. దాని అర్థమేమనగా వారికి వారి లక్ష్యము దేవుని వైపు నుండి లభించదు. ఏ చక్రవర్తిత్వం అల్లాహ్ తాలా వైపు నుండి అనుగ్రహించ బడుతుందో అది హజ్రత్ అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్ రజి, అలీ రజిలకు లభించింది. వారిని కాదని మరెవరికి కూడ లభించలేదు. ఇతరులకు లభించిన చక్రవర్తిత్వం షైతాన్ ద్వారా గాని లేదా మానవుల ద్వారా గాని లభించింది. లేనిచో లెనిన్ , స్టాలిన్, మాలన్‌కోఫ్‌లు బిస్మిల్లాహ్‌ను పఠించలేదు. అయినా కూడ వారికి చక్రవర్తిత్వం లభించింది. రోజ్ వెల్ట్, ట్రోమెన్, ఆయిజన్ హార్వేలు కూడ బిస్మిల్లాహ్‌ను పఠించలేదు. కాని వారికి కూడ చక్రవర్తిత్వం లభించింది. వారికి బిస్మిల్లాహ్ అంటే ఏమిటో కూడ తెలియదు. వారి మనస్సులో బిస్మిల్లాహ్‌కు ఎలాంటి ప్రాధాన్యత కూడ లేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా బిస్మిల్లాహ్ పఠించనిచో శుభములు దక్కవు అని చూసినచో దాని అర్థం వారికి అల్లాహ్ తాలా వైపు నుండి ఏమియును లభించదు. ఎవరైతే ప్రతి ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ప్రారంభించుటకు ముందు బిస్మిల్లాహ్‌ను పఠిస్తారో వారికే అల్లాహ్ తాలా వైపు నుండి శుభములు లభిస్తాయి. కావున అల్లాహ్ తాలా వైపు నుండి లభించునట్టి దానిలో ఎక్కువ శుభములు ఉంటాయా? లేక ప్రజల వలన లభించునట్టి వాటిలో ఎక్కువ శుభములు ఉంటాయా? ఇప్పుడు ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవచ్చును. మానవ ప్రయత్నం వలన లభించునట్టి రాజరికాలు అంతరించిపోతాయి కూడ. కానని అల్లాహ్ తాలా వైపు నుండి లభించు రాజరికాలు ఎన్నడు అంతరించిపోవు. "

ఈ వాస్తవాన్ని నేటి ముసల్మానులు అర్థం చేసుకున్నచో ఎంత బాగుండునో. వారు బిస్మిల్లాహ్‌ను పఠిస్తారు కాని అది కేవలం నోటి ద్వారనే పలుకుతారు తప్ప మనస్ఫూర్తిగా పలకడం లేదని అర్థమవుతుంది.

మరల ఇలా వ్రాసారు. " యజీద్‌కూడ ఒక చక్రవర్తియే, కాని అతనికి ఎంత గర్వం ఉండేది. అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వంశాన్ని నాశనం చేశాడు. " బయటికి మాత్రం అతడు తనకు తాను ముసల్మానుడిని అని చెప్పుకుంటాడు. " అతడు హుజూర్ (స) సంతానాన్ని హత్య చేయించాడు. అతని మెడ క్రిందికి వంగేది కాదు. " చాలా పొగరుగా వ్యవహరించేవాడు. " తన ముందు ఎవరు కూడ మాట్లాడకూడదని భావించేవాడు.

హజ్రత్ అబూబకర్ రజి కూడ చక్రవర్తిగా కొనసాగారు. కాని వారిలో వినమ్రత ఉండేది. విధేయత ఉండేది. అల్లాహ్ తాలా నన్ను ప్రజలకు సేవ చేయడానికి నియమించాడని వారు రజి తెలిపేవారు. ఈ సేవ కోసం ఎంత సమయం లభించినచో అంతయు అతని ఉపకారమే.

కాని యజీద్ మాత్రం నాకు నా తండ్రి ద్వారా చక్రవర్తిత్వం లభించింది. నేను ఎవరినైన చంపుదును. ఎవరినైన వదిలి పెట్టుదును. బహిర్గతముగా చూసినచో యజీద్ తన రాజరికంలో హజ్రత్ అబూబకర్‌రజిను మించిపోయినట్లుగా కనిపిస్తుంది. అతడు నేను వారసత్వపు చక్రవర్తిని అని అనేవాడు. కావున నా ముందు మాట్లాడే అర్హత ఎవరికి లేదు అని అనేవాడు. కాని హజ్రత్ అబూబకర్ రజి మాత్రం రాజునయ్యే భాగ్యం నాకు ఎక్కడిది?. నాకు లభించినదంతయు అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే లభించినది. నాకు నేనుగా చక్రవర్తిని కాలేదు. నేను ప్రతి ఒక్కరికి సేవకుడిని. నేను పేదవారికి సేవకుడినే, సంపన్నులకు సేవకుడినే. ఒకవేళ నాతో ఏదైన పొరపాటు సంభవించినచో అందుకు కూడ మీరు నా నుండి ప్రతీకారంను తీర్చుకోండి. అంతేగాని ప్రళయ దినమున నన్ను అవమాన పర్చకండి. " హజ్రత్ అబూబకర్ రజి ను గూర్చి " ఎవరైన విన్నచో ఇదేమిటి. వారికి ఒక వార్డు మెంబర్ కు ఉన్నంత ప్రాధాన్యత కూడ లేదు అని అంటారు. కాని వారు యజీద్‌ను గూర్చి విన్నచో ఇవి ఖైసర్ మరియు కిస్రాలకు చెందిన రాజరికపు పలుకులు అని అంటారు. " ఇవి రాజరికపు పలుకులు యజీద్ మాట్లాడుచున్నాడు. " కాని హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందినచో వారి కుమారులు, వారి మనుమలు వారి మునిమనుమలు ఆ తరువాత వారి వారసులు, వారి సంతానం, వారి మనుమలు, వారి మునిమనుమలు అంటూ ఏమి ఉండదు అందరు అబూబకర్ రజితో సంబంధాన్ని కల్పుకోవడాన్ని గర్వముగా భావిస్తారు. వారిని కూడ వదిలి పెట్టుము. అబూబకర్ రజి వైపు కలువని వారు కూడ, వారి వంశానితో సంబంధం లేనివారు కూడ వారి ఘటనలను చదివినప్పుడు, నేటికి కూడ వారి కన్నుల నుండి కన్నీరు కారుతుంది. వారి అభిమానం ఉప్పొంగుతుంది. ఎవరైన వారి గురించి చెడుగా మాట్లాడినచో వారి రక్తం మరుగుతుంది. మొత్తానికి వారి సంతానంను ప్రక్కన పెట్టుము. అన్యులు కూడ వారి కొరకు తమ ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉంటారు. కలిమాను పఠించునట్టి ప్రతి ఒక్కరు వారి పేరును వినగానే రజియల్లాహ్ తాలా అన్‌హు అని చాలా గర్వముగా పలుకుతారు. కాని గర్వించినట్టి ఆ యజీద్ తనకు తాను చక్రవర్తి కుమారుడిని అయినందున చక్రవర్తిని అని పలుకువాడు మృతి చెందినప్పుడు ప్రజలు అతని కుమారుడిని రాజును చేశారు. శుక్రవారం రోజున అతడు మెంబర్ పైకి వచ్చి నిలబడ్డాడు. ఆపై ఇలా అన్నాడు. ఓ ప్రజలారా! నా తాతా తన కంటే అర్హులు ఉన్నప్పుడు తాను రాజుగా నియమించడ్డాడు. నా తండ్రి కంటే ఉత్తములైన అర్హులు ఉన్న సమయంలో నా తండ్రి రాజుగా నియమించబడ్డాడు. ఇప్పుడు మీరు నన్ను రాజు ను చేశారు. నిజానికి నా కంటే గొప్ప అర్హులు ఉన్నారు. ఓ ప్రజలరా! నేను ఈ భారాన్ని మోయలేను. నా తండ్రి, నా తాతా అర్హుల హక్కులను దోచుకున్నారు. కాని నేను మాత్రం వారి హక్కులను హరించివేయుటకు సిద్ధముగా లేను. మీ ఖిలాఫత్ మీకు అప్పగిస్తున్నాను. మీకు ఇష్టం వచ్చిన వారికి ఇచ్చుకోండి. నేను అందుకు అర్హుడను కాను. నా తండ్రిని, తాతను కూడ అందుకు అర్హులని భావించడం లేదు. వారు దౌర్జన్యముగా, కృరముగా అధికారాన్ని కబ్జా చేశారు. కావున నేను అర్హులకు వారి హక్కును ఇవ్వదలచుకున్నాను. అని పలికి వారు ఇంటికి వెళ్ళిపోయారు. అతని తల్లి ఈ విషయంను వినగానే ఇలా అన్నది. ఓరి దుర్మార్గుడా! నీవు నీ తండ్రి మరియు తాతల పరువు తీశావు. అందుకు అతడు ఇలా సమాధానం ఇచ్చాడు. ఒకవేళ అల్లాహ్ తాలా నీకు తెలివి తేటలను ఇచ్చినచో నేను నా తండ్రి మరియు తాతల పరువు తీయలేదు, నేను వారి పరువును కాపాడినాను అని అర్థం చేసుకునే దానివి. అని పలికి అతడు తన ఇంట్లోకి వెళ్ళి ఒక మూలన కూర్చుండిపోయాడు. మరణించు వరకు అతడు ఇంట్లో నుండి బయటికి రాలేదు. "

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 34, పుట 86-88)

కావున అల్లాహ్ తాలా వైపు నుండి లభించునట్టి ఈ దేశాల రాజులు కూడ వాటి హక్కులను చెల్లించవచ్చును. మన ముసల్మాను దేశాల నాయకులకు, రాజులకు ఇది కూడ ఒక గుణపాఠమే.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెల్పుచున్నారు. " ఇస్లాంకు సేవ చేయడం వలన, ధర్మం కొరకు త్యాగాలు చేయడం వలన నేడు కూడ హజ్రత్ అబూబకర్ రజికు లభించినట్టి వైభవం నేటి గొప్ప గొప్ప రారాజులకు లభించినదా?. నేటి ప్రపంచంలో హజ్రత్ అబూబకర్ రజికు లభించినట్టి వైభవం ఏ ఒక్కరికి కూడ దక్కలేదు. హజ్రత్ అబూబకర్ రజిను ప్రక్కన పెట్టండి. ముసల్మానుల దృష్టిలో హజ్రత్ అబూబకర్ రజి సేవకులకు దక్కిన కీర్తి ప్రతిష్టలు కూడ నేటి గొప్ప గొప్ప రాజులకు దక్కలేదు. నిజం చెప్పలాంటే మనకు హజ్రత్ అబూబకర్ రజి గారి కుక్క కూడ గొప్ప గొప్ప పలుకుబడి ఉన్నవారి కంటే ఎక్కువ ప్రియమైనది అనిపిస్తుంది. ఎందుకనగా వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి సేవకులైనారు. " మరల ఇలా తెలిపారు. "..... వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఇంటికి సేవకులైనారు. కావున వారి ప్రతి వస్తువు మనకు ప్రియమైనదిగానే అనిపిస్తుంది. ఆ వైభవాన్ని ఎవ్వరు కూడ మన మనస్సులో నుండి తీసివేయ్యలేరు. " (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 19, పుట 681)

మనం ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కించపరుస్తామని మనపై ఆరోపణలు చేస్తుంటారు. నిజానికి మన ఆలోచనలు మాత్రం ఈ విధముగా ఉంటాయి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " హజ్రత్ అబూబకర్ రజి గారి ఒక కుమారుడు చాలా ఆలస్యముగా ఇస్లాంను స్వీకరించాడు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశంలో కూర్చొని ఉండగా అనేక అంశాలపై చర్చలు జరుగసాగాయి. ఆ చర్చ క్రమంలో ఆ కుమారుడు హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నాడు. అబ్బాజాన్! ఫలాన యుద్ధ సమయంలో నేను ఒక బండరాయి వెనకాల దాగి ఉన్నాను. మీరు నా ముందు నుండి రెండు సార్లు వెళ్ళారు. ఆ సమయంలో నేను తలచుకున్నచో నిన్ను అక్కడే చంపివేసేవాడిని, కాని మీరు నా తండ్రి కావున నేను మీపై చేయి ఎత్తలేదు అని అన్నాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా అన్నారు. నేను ఆ సమయంలో నిన్ను చూడలేదు. ఒకవేళ నేను నిన్ను చూసినచో నీవు దేవుని శత్రువు రూపంలో నీవు మైదానంలోకి వచ్చావు కావున నేను నిన్ను తప్పకుండా చంపివేసేవాడిని."

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 16, పుట 621-622)

హజ్రత్ అబూబకర్ రజి గారి గుణగణాలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పుచున్నారు. " అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు స్వభావంలో మంచి తనపు నూను మరియు బత్తి రెండు మొదటి నుండే ఉండెను. " అనగా వారిలో వెలుగు నిచ్చు తత్వం ఉండెను. తేజస్సునిచ్చు స్వభావం ఉండెను. " అందుకోసమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం

గారి పవిత్రమైన బోధనలువెంటనే వారిని ప్రభావితం చేసి వెలుగునిచ్చు నట్లు చేశాయి. వారురజి హుజూర్ (స) తో ఎలాంటి చర్చలు చేయలేదు. ఎలాంటి సంకేతాలు, అద్భుతాలను వారు కోరలేదు. వారు విన్న వెంటనే కేవలం మీరు ప్రవక్తుత్వ ప్రకటన చేశారా? అని మాత్రమే అడిగారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు వారు రజి అలాగైనచో మీరు సాక్షిగా నిలవండి. నేను అందరి కంటే ముందుగా విశ్వసించు తున్నాను అని పలికారు. "

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " పరీక్షించి చూసిన విషయమేమనగా అధికముగా ప్రశ్నించువారు చాలా తక్కువగా మార్గదర్శకం పొందారు. ఆ౦ సద్భావనను, సహనంను కల్గియున్నవారు. పూర్తి స్థాయిలో మార్గదర్శకంను పొందుతారు. అందుకు నిదర్శనం అబూబకర్ రజి మరియు అబూ జహల్ ఇద్దరు ఉన్నారు. అబూబకర్ రజి తగాద పడలేదు, సంకేతం చూపించమని అడగలేదు. కాని వారికి సంకేతం అడిగినవారి దక్కని ఎన్నో దక్కినాయి. వారు సంకేతం తరువాత సంకేతాన్ని చూశారు. చివరికి వారే స్వయముగా ఒక గొప్ప సంకేతముగా మిగిలిపోయారు. కాని అబూజహల్ వాధిస్తూనే ఉన్నాడు. వ్యతిరేకించాడు. మూర్ఖత్వంతో బయటికి రాలేక పోయాడు. అతడు కూడ సంకేతం తరువాత సంకేతాన్ని చూశాడు కాని అర్థం చేసుకోలేక పోయాడు. చివరికి అతడు ఇతరుల కొరకు సంకేతంగా మారి వ్యతిరేకిగానే నాశనమైపోయాడు. "

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 165, ఎడిషన్ 1984)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " మక్కాకు చెందిన మట్టితో అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు మరియు అబూజహల్‌లు సృష్టించబడ్డారు. మక్కా అదే మక్కా ప్రాంతం. నేడు కోట్లాది మంది ప్రజలు వివిధ తెగలకు, జాతులకు చెందిన వారు ప్రపంచంలోని నలుమూలల నుండి అక్కడ ఏకమవుతారు. ఆ నెలమట్టిలో నే ఈ ఇద్దరు మానవులు జన్మించబడ్డారు. వారిలో మొదట ప్రస్తావించబడినవారు తమ సద్గుణం, కృషి వలన మార్గదర్శకం పొంది, సిద్దీఖియత్ అనబడే లక్షణపు సంపూర్ణతను పొందారు. రెండవ వ్యక్తి దుష్టత్వం, దుర్మార్గం, శత్రుత్వం, సత్య నిరాకరణ వంటి వాటి వలన ప్రాచుర్యం పొందాడు.

గుర్తుంచుకోండి! సంపూర్ణత రెండు అంశాలలోనే ఉంటుంది. ఒకటి దైవత్వం, రెండవది షైతానితత్వం. దైవత్వం గల వ్యక్తి ఆకాశంలో ప్రాముఖ్యతను, గౌరవాన్ని పొందుతాడు. కాని షైతానితత్వం గల వ్యక్తి షైతాన్‌ల సంతానంలో ప్రాముఖ్యతను పొందుతాడు.

మొత్తానికి ఒకేచోట ఇద్దరు ఉన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరి పట్ల కూడ ఎలాంటి భేదభావాలను చూపించలేదు. అల్లాహ్ తాలా ఆదేశించిన విధముగా అందరికి సమానంగా ఆయా ఆజ్ఞలను అందించారు. కాని దురదృష్ట వంతులు, దౌర్భాగ్యులు దానిని కోల్పోయారు. సద్గుణవంతులు మార్గదర్శకం పొంది సంపూర్ణులైనారు. అబూజహల్ మరియు అతని మిత్రులు రెండు పదుల సంఖ్యలో సంకేతాలను చూశారు. అల్లాహ్ తాలా యొక్క శుభములను, అనుగ్రహాలను చూశారు. కాని అవి వారికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేక పోయాయి. "

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 164, ఎడిషన్ 1984)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " చూడండి! పవిత్రమైన మక్కా నగరంలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించినప్పుడు అబూజహల్ కూడ మక్కాలోనే ఉన్నాడు. మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు కూడ మక్కాలోనే ఉన్నారు. కాని అబూబకర్ రజి స్వభావంలో సత్యాన్ని స్వీకరించడంతో పాటు మరికొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. వారు రజి ఇంకా నగరంలోకి ప్రవేశించక ముందే. మార్గ మధ్యలోనే ఒక వ్యక్తి ని ఏదైన క్రొత్త సమాచారం ఉన్నదా? అని అడిగారు. అందుకు ఆ బాటసారి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేశారు అని తెలుపగా వారు రజి అక్కడే విశ్వసించారు. వారు ఎలాంటి సంకేతాన్ని, అద్భుతాన్ని అడుగలేదు. కాని ఆ తరువాత అసంఖ్యాకమైన మహాద్భుతాలను చూశారు. ఆ తరువాత స్వయముగా వారే ఒక సంకేతముగా నిలిచారు. కాని అబూజహల్ మక్కాలో ఉండి కూడ, వేలాది సంకేతాలను చూసి కూడ అతడు వ్యతిరేకిస్తూనే ఉండిపోయాడు, వ్యతిరేకించడంను వదిలి పెట్టలేక పోయారు. చివరి వరకు ద్వేషిస్తూనే ఉండిపోయాడు.

ఇందులోని ఆంతర్యమేమిటి? రహస్యం ఏమిటి?. ఇరువురు ఒకే చోట జన్మించారు. ఒక సత్యవంతుడిగా మిగిలిపోయారు. మరొకరు అబుల్ హకమ్ అని పిలువబడేవాడు అబూ జహల్‌గా మారిపోయాడు. ఇందులోని ఆంతర్యమేమనగా, అతని స్వభావంలో సత్యతకు సంబంధించిన ఏ అంశం లేకుండెను. మొత్తానికి విశ్వాస అంశాలు అనుబంధంపైనే ఆధారపడి ఉంటాయి. అనుబంధం ఉన్నచో వారే స్వయముగా ముఅల్లిమ్‌గా మారుతారు. సత్య బోధనలను బోధిస్తుంది. ఈ కారణంచేతనే దైవాంశ సంబోధితులను కూడ ఒక సంకేతముగానే భావిస్తుంటారు. " (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 11-12, ఎడిషన్ 1984)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " నా దేవుడు నాకు తెల్పిన విషయమేమనగా, సిద్దీఖ్ మరియు ఫారూఖ్ మరియు ఉస్మాన్ (రజియల్లాహ్ అన్హుంలు) పుణ్యాత్ములు మరియు విశ్వాసులు. పైగా వారు అల్లాహ్ చేత ఎన్నుకోబడినవారు. అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం చేత ప్రత్యేకించబడ్డారు. దైవజ్ఞానం గల ఎంతో మంది వారు ఉపకారులని కూడ సాక్ష్యానిచ్చారు.

వారు మహోన్నతుడైన, పవిత్రుడైన అల్లాహ్ కోసం తమ జన్మస్థానాలను వీడినారు. ప్రతి యుద్ధం మంటలోకి దూకినారు. ఎండాకాలపు మిట్ట మధ్యాహ్నపు సేగలను మరియు చలికాలపు అర్థరాత్రి చల్లదనాన్ని కూడ వారు లెక్కచేయ్యలేదు. నిజం చెప్పాలంటే మరుగుతున్న ఉడుకు రక్తం ఉన్నటువంటి యువకుల వలే ధర్మ మార్గంలో తమను తాము అర్పించుకున్నారు. తమ వారి కోసం , బంధువుల కోసం ఆలోచించలేదు. సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ ఓసం సర్వస్వాన్ని వదులుకున్నారు. వారి ఆచరణలలో సువాసన, వారి కార్యములలో గుప్పుమనే తనంలు ఉన్నాయి. ఇవన్నియు వారి స్థాయికి చెందిన తోటలు మరియు వారి సత్కార్యముల వనాల వైపు మార్గదర్శకం చేస్తాయి. వారి నుండి వీచే చల్లటి గాలి సువాసనలను వెదజల్లుతూ వారి ఆంతర్యములను గూర్చి వివరిస్తుంటాయి. వారి తేజస్సులు పూర్తి స్థాయిలో మనపై బహిర్గతమైపోతుంటాయి. "

(సిర్రుల్ ఖిలాఫా, అనువాదం. పుట 25-26)

మరల వారు (అ) ఇలా తెలిపారు. " అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ తాలా షేఖైన్‌లను " అనగా (అబూబకర్ రజి మరియు ఉమర్ రజి)లకు మరియు మూడవ వ్యక్తి జున్నూర్ లకు " అనగా హజ్రత్ ఉస్మాన్ రజి " ప్రతి ఒక్కరికి ఇస్లాం యొక్క ద్వారాలకు మరియు మహోన్నతులైన (ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం) గారిసైన్యానికి వీరినే మొదటి సైనిక బృంధంగా చేసినాడు. కావున ఎవరైతే వారి వైభవాన్ని తిరస్కరిస్తారో , వారి ఖచ్చితమైన ఆధారాలను తక్కువచేసి చూపుతారో , వారిని గౌరవించకుండా వారిని అవమాన పరుస్తుంటారో, వారిని చెడుగా గుర్తుచేసుకుంటారో , వారిని దూషిస్తుంటారో అలాంటి వారి దుస్థితిని గూర్చి మరియు వారి విశ్వాసం మాయమైపోతుందనే భయం కల్గుతుంది.

వారిని ఎవరైతే చూశారో, వారిపై ఆరోపణలు చేశారో, నిందలు మోపారో, అలాంటి వారి మనస్సులను కఠినముగా చేయబడును, వారు కరుణామయుడైన అల్లాహ్ ఆక్రోశనంకు కారకులగుదురు. నేను పదే పదే అనుభవించి చూశాను. ఈ విషయాన్ని నేను ఎంత స్పష్టముగా తెలియజేశాను. ఆ పుణ్యాత్ముల పట్ల ఈర్ష్యను, అసూయను కల్గియుండడం శుభములను అనుగ్రహించు అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని తెంచుకోవడమే అవుతుంది. వారితో ఎవరైన శత్రుత్వాన్ని పెంచుకున్నచో అలాంటి వారిపై కరుణామయుడు, దయాళువు అయిన అల్లాహ్ తాలా యొక్క మార్గములన్నియు మూసివేయబడుతాయి. అలాంటి వారి కోసం విజ్ఞాన మరియు విజ్ఞతతో కూడిన ఏ ద్వారములు తెరువబడవు. " (సిర్రుల్ ఖిలాఫా, అనువాదం పుట 28-29)

మరల ఇలా తెలిపారు. " అట్టి మహోన్నతున్ని ఎలా నిందించగలరు. వారి వాగ్దానానికి అల్లాహ్ సాక్షిగా నిలిచాడు. " కొందరు ప్రజలు, తెగల వారు తప్పుడు పదాలను వారిని గూర్చి ఉపయోగిస్తారు. మరల వారు (అ) ఇలా తెలిపారు. " వారి వాగ్దానానికి అల్లాహ్ సాక్షిగా నిలిచిన అట్టి మహోన్నతున్ని మీరు ఎలా నిందించగలరు?. వారు అల్లాహ్‌ను సహాయంను కోరగా అల్లాహ్ వారికి సహాయంను అందించాడు. అతనికి సహకరించడం కోసం సంకేతాలను చూపించాడు. దుర్మార్గుల ఎత్తుగడలను నామరూపాలు లేకుండా చేశాడు. మరల వారు " అనగా " (అబూబకర్ రజి) ఓడించునట్టి విపత్తులనుండి బలప్రయోగపు వరదల నుండి ఇస్లాంను కాపాడినారు. వినాశనం చేయునట్టి సర్పాన్ని చంపివేశారు. వారు రజి శాంతి భద్రతలను నెలకొలిపారు. అల్లాహ్ అనుగ్రహం వలన ప్రతి మోసకారిని అణిచి వేశారు. మరియు హజ్రత్ (అబూబకర్) సిద్దీఖ్ రజి గారి అనేక ప్రత్యేకత దృష్ట్యా, అసంఖ్యామైన శుభముల దృష్ట్యా చూసినచో ముసల్మానుల తలలు వారి రజి ఉపకారంతో వంగిపోవును. దౌర్జన్యులు తప్ప మరెవరు కూడ ఈ విషయాన్ని తిరస్కరించ

లేరు.

ఏ విధముగానైతే అల్లాహ్ తాలా విశ్వాసుల కొరకు వారిని శాంతి ప్రియులుగా, అవిశ్వాసులు మరియు ధర్మభ్రష్టుల మంటను చల్లార్చువారిగా చేసినట్లుగానే వారిని ప్రప్రథమ స్థాయికి చెందిన దైవ గ్రంథ అనుచరుడిగా, ఖుర్ఆన్ సేవకుడిగా మరియు అల్లాహ్ తాలా యొక్క స్పష్టమైన గ్రంథమును విస్తరింప జేయువారిగా చేశాడు. కావున వారు రజి ఖుర్ఆన్‌ను ఏకీకృతం చేయడంలో, కరుణా మయుడైన అల్లాహ్ యొక్క ప్రియనేస్తమైన సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన క్రమబద్ధీకరణ మేరకు పూర్తి స్థాయిలో వారు కృషి చేశారు. ధార్మిక చింతనలో వారు రజి కన్నులు ఒక చెలిమ కంటే ఎక్కువ కన్నీరు కార్చాయి. "

(సిర్రులు ఖిలాఫా, అనువాదం. పుట 57-58)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " ఆశ్చర్యకరమైన విషయమేమనగా, షియ్యా ప్రజలు " షియ్యా ప్రజలలో కొందరు "(హజ్రత్ ) అబూబకర్ సిద్దీఖ్ రజి శత్రువులు అధికముగా ఉన్న సమయంలో విశ్వసించారు అని, కష్టాల కడలిలో వారు (హజ్రత్ ముహమ్మద్ ) ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంను ఎంచుకున్నారని, ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం (మక్కా) నుండి బయలు దేరుతున్న సమయంలో వారురజి కూడ ఎంతో సత్యతతో, విధేయతతో హుజూర్ (స)తో పాటు బయలుదేరినారని, అన్ని రకాల బాధలను భరించారని, జన్మస్థలాన్ని, మిత్రులను, ఆప్తులను అందరిని, కుటుంబ సభ్యులందరిని వీడి దైవమాధుర్యంను స్వీకరించారని, ఆ తరువాత జరిగిన ప్రతి యుద్ధంలో వారు రజి పాల్గొన్నారని, అవిశ్వాసులతో యుద్ధం చేశారని, ప్రవక్త (అహ్మద్) ముఖ్తార్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సహాయం అందించారని స్వీకరిస్తుంటారు. అంతేగాకా వారు రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత కూడ దాంభికులు ధర్మభ్రష్టతను అవలంభించారని, ఎంతో మంది అసత్యులు ప్రవక్తృత్వ ప్రకటనలు చేశారని అప్పుడు వారు రజి వారందరితో యుద్ధంచేశారని, చివరికి దేశంలో మరల శాంతి భద్రతలను నెలకొలిపారని, విపత్తును లేవనెత్తిన వారిని మట్టి కరిపించారని కూడ అంగీకరిస్తుంటారు.

ఆ తరువాత వారు రజి మృతిచెంది ప్రవక్తల నాయకులు, విశ్వాసుల ఇమాం (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సమాధి ప్రక్కనే సమాధి చేయబడ్డారు. వారు రజి దేవుని ప్రియనేస్తం మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఎన్నడు వేరు కాలేదు. జీవితంలోను, మరణం తరువాత కూడ. అలా ఆ ప్రేమికుడు కొన్ని రోజుల వ్యత్యాసం తోనే మరల కలిసిపోయారు. తన అభిమానపు బహుమానంను అప్పగించారు. అయినా కూడబఇంకా ఆశ్చర్యకర విషయమేమనగా, షియ్యా ప్రజల అభిమతం ప్రకారంగా చూసినచో " అనగా ఆరోపణలు చేయువారు. " ఇలా అంటారు . అల్లాహ్ తాలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఖాతమున్నబియ్యీన్‌గా ప్రకటించి ఇరువురు మోసకారులు మరియు ద్రోహుల మధ్య వేరు చేశాడు. తమ ప్రవక్త మరియు ప్రియనేస్తం (స)ను ఆ ఇరువురి నుండి (అబూబకర్ రజి మరియు ఉమర్ రజి) ల పొరుగు నుండి వారి బాధల నుండి కాపాడలేక పోయాడు. ఒక విధముగా చెప్పదలచినచో ఆ ఇరువురు ఈ ప్రపంచంలో మరియు పరలోకంలో కూడ హుజూర్ (స)ను బాధించు మిత్రులుగానే వదిలివేశాడు. (నవూజ్ బిల్లాహ్) ఆ ఇరువురు అపవిత్రుల నుండి హుజూర్ (స)ను దూరం చేయలేదు. మన అల్లాహ్ వారు పలుకునట్టి విషయాల కంటే పవిత్రుడు." వారు పలుకునవి అసత్యాలు. వారు తెల్పినట్లుగా ఏమిజరుగలేదు. " నిజానికి అల్లాహ్ ఆ ఇరువురు పవిత్రులను " అనగా హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను " ఆ ఇరువురు పుణ్యాత్ములను ఆ పవిత్రుల ఇమాం సల్లల్లాహు అలైహి వసల్లంతో మమేకం చేశారు. నిశ్చయముగా ఇందులో విజ్ఞానులకు ఒక సంకేతం గలదు. "

(సిర్రుల్ ఖిలాఫా అనువాదం, పుట 72-73)

మరల వారు ఈర్ష్యపడు షియ్యాలను గూర్చి ఇలా తెలిపారు. " ఒకవేళ ఈర్ష్య పడు షియ్యా తెగవారిని వ్యతిరేకులలో నుండి, తిరస్కరులలో నుండి బయటికి వచ్చి ఇస్లాంను స్వీకరించిన ప్రప్రథమ యవ్వనస్థులు ఎవరు? అని అడిగినచో వారు హజ్రత్ అబూబకర్ రజి అని సమాధానం ఇవ్వకుండా మరేమి చేయలేరు.

మరల వారినిహజ్రత్ ఖాతమున్నబియ్యీన్‌సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ప్రస్థానం చేసినది ఎవరు?. అన్ని రకాల బంధనాలను తెంచుకున్నది ఎవరు? హుజూర్ ( స) వెళ్ళిన ప్రతి చోటుకు వెళ్ళిన వారు ఎవరు? అని అడిగినచో వారికి హజ్రత్ అబూబకర్ రజి అని చెప్పడం గాకుండా మరేలాంటి సమాధానం దొరకదు. ఆ తరువాత మోసగాడైన సరే ఖలీఫాగా ఎన్నుకోబడిన వారిలో మొదటి వారు ఎవరు? అని అడిగినచో వారి వద్ద అబూబకర్ అని కాకుండా మరేలాంటి సమాధానం ఉండదు. మరల వారిని అన్ని దేశాలలో ఖుర్ఆన్‌ను ఏకం చేయించిన వారు ఎవరు? అని అడిగినచో నిస్సందేహంగా వారు హజ్రత్ అబూబకర్ రజి అని సమాధానం ఇచ్చేదరు. ఆ తరువాత అవతార పురుషులలో ఉత్తములు మరియు విశ్వాసులకు నాయకులైన (స) గారి ప్రక్కన ఎవరు సమాధి చేయబడ్డారు? అని అడిగినచో నిర్భంతరంగా అబూబకర్ రజి మరియు ఉమర్ రజిలు అని సమాధానం ఇచ్చేదరు. వీటి అన్నింటిని మించి ఆశ్చర్యకర విషయమేమనగా, (మాజల్లాహ్) అన్ని రకాల ప్రత్యేకతలు అవిశ్వాసులకు, దాంభికులకే ఇవ్వడం జరిగిందా?. ఇస్లాం యొక్క అన్ని రకాల ప్రయోజనాలు, శుభములు శత్రువుల చేతుల మీదుగానే బహిర్గతం అయినాయా?.

ఇస్లాం కొరకు ప్రప్రథముడైన వ్యక్తి అవిశ్వాసుడు, అసత్యవంతుడు అని ఏ విశ్వాసుడైన ఆలోచించగలడా?. అది కూడ అవతార పురుషులందరికి తలమానికం అయినా మహోన్నతునితో పాటుగా అందరి కంటే ముందుగా ప్రస్థానం చేసిన వారు విశ్వాసరహితులు? ధర్మభ్రష్టులా?. ఇలా చూసినచో ప్రతి అనుగ్రహం అవిశ్వాసులకే దక్కినది. చివరికి పుణ్యాత్ముల నాయకుని సమాధి ప్రక్కన చోటు కూడ.

(సిర్రుల్ ఖిలాఫా, అనువాదం పుట 75-76)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "వాస్తవమేమనగా, (అబూబకర్ ) సిద్దీఖ్ రజి, మరియు (ఉమర్ ) ఫారూఖ్ రజి ఇరువురు గొప్ప అనుచరులు. వారు ఇరువురు హక్కులను చెల్లించు విషయంలో ఎలాంటి జాప్యం చేయలేదు. వారు ధార్మికతను తమ మార్గంగా, న్యాయబద్ధతను తమ లక్ష్యముగా ఎంచుకున్నారు. వారు పరిస్థితులను క్షుణ్ణముగా పరిశీలించారు. వాస్తవాల ఆగాధం వరకు చేరుకున్నారు. ప్రాపంచిక ప్రయోజనాలు ఎన్నడు వారి లక్ష్యం కాలేదు. వారు తమ ప్రాణాలను అల్లాహ్ కొరకు అర్పించారు. అధిక అనుగ్రహాల మరియు పవిత్ర ప్రవక్త ధర్మమునకు సహకరించుటకు ఇరువురు మహోన్నతులు ( అనగా అబూబకర్ మరియుఉమర్ రజియల్లాహ్ అన్‌హుమా) వంటి వారిని నేను మరొకరిని చూడలేదు. వీరు ఇరువురు సూర్యుని వలే ప్రకాశించు సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుసరణలో చంద్రుని కంటే ఎక్కువగా కాంతిని వెదజల్లారు. హుజూర్ (స) అభిమానంలో అంతరించిపోయారు. వారు సత్యం కోసం అన్ని రకాల ఇబ్బంధులను అనుభూతిగా భావించారు. సాటి లేని ఆ ప్రవక్త కోం అన్ని రకాల అవమానాలను దైవ ప్రీతిగా భావించారు. అవిశ్వాసులు, వ్యతిరేకుల సైన్యాలతో యుద్ధాలు చేశారు. సింహాల వలే ముందుకు దూకారు. చివరికి ఇస్లాం విజయం సాధించింది. శత్రువుల సమూహాలు నాశనమైపోయాయి. విగ్రహారాధన అంతరించి పోయింది. అది నామరూపాలు లేకుండా పోయింది. ధర్మం, సమాజం యొక్క సూర్యుడు ప్రకాశించసాగాడు. ఆమోధయోగ్యమైన ధార్మిక సేవలు వారు చేస్తూ వచ్చారు. ముసల్మానులను కృతజ్ఞులుగా చేశారు. వారి ఇరువురి అంతిమము ఖైరిల్ ముర్సలీన్‌కు తోడుగా చేరుకోవడంతో ముగిసింది. "

మరల వారు (అ) ఇలా తెలిపారు. ".... అల్లాహ్ అక్బర్. ఆ ఇరువురు (అబూబకర్ రజి మరియు ఉమర్ రజి)ల సత్యత, స్వచ్చతల ప్రామాణికం ఎంత గొప్పదో. వారు ఇరువురు ఎంతో శుభప్రదమైన సమాధి ప్రక్కన సమాధి చేయబడ్డారు. ఒకవేళ మూసా (అ) మరియు ఈసా (అ) లు ప్రాణాలతో ఉన్నచో వారు కోరుకున్న కూడ వారికి ఆ ఆవకాశం దక్కేది కాదు. కాని ఈ స్థానం కేవలం ఆకాంక్షతో లభించ లేదు. కోరిక వలన దక్కలేదు. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క అమితమైన కరుణ వలన మాత్రమే దక్కినది. "

(సిర్రుల్ ఖిలాఫా అనువాదం, పుట 77-78, రూహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 345-346)

మరికొంత భాగం ఉన్నది ఇన్షా అల్లాహ్ తదుపరి జుమాలో ప్రసంగించెదను.

---

వ అఖీముస్సలాత వలాతకూనూ మినల్ ముష్‌రికీన్ (అర్‌రూమ్:32)

ఇన్నస్సలాత కానత్ అలల్‌ముఅమినీన కితాబన్ మౌఖూతన్ (అన్ నిసా': 104)

ఖుల్ మా యఅబఉ బికుమ్ రబ్బీ లౌలా దుఆఉకుమ్ (అల్ ఫుర్‌ఖాన్:78)

వ ఖాల రబ్బికుము ద్ఊనీ అస్‌తజిబ్ లకుమ్ (ఘాఫిర్:61)

సారిఊ ఇలా మగ్‌ఫిరతిన్ మ్మిర్రబ్బికుమ్ వ జన్నతిన్ అర్‌జుహాస్సమావాతు వల్‌అర్‌జు

ఉఇద్దత్ లిల్‌ముత్తఖీన (ఆల్ ఇమ్రాన్:134)

యాఅయ్యుహల్లజీన ఆమనుజ్ కురుల్లాహా జిక్‌రన్ వ్వసబ్బిహూహు బుక్‌రతవ్వ అసీలన్(అల్ అ'హ్'జాబ్:42)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 19 JAN 2023 Issue No. 3.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

(8వ పేజి తరువాత చదవండి) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. అనుచరులు పవిత్రమైన సమాజీకులు. వారి ప్రశంసనలు ఖుర్ఆన్ మొత్తం నిండి యున్నాయి. మీరు కూడ అలాగే ఉన్నారా?. ఒకవైపు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్‌కి తోడుగా ఉన్నటి వంటి వారు అనుచరులను పోలినట్లుగా ఉంటారు అని పలికినప్పుడు (మీరు అలాగే ఉన్నారా). ఆ అనుచరులు తమ ధనాన్ని, తమ జన్మస్థలాన్ని దైవ మార్గంలో అర్పించారు. అన్నింటిని వదిలి వేశారు. హజ్రత్ సిద్ధీఖే అక్బర్ రజియల్లాహ్ తాలా అన్‌హు వ్యవహారమును పదే పదే మీరు విని ఉండవచ్చును. ఒకసారి దైవ మార్గంలో ధనమును ఖర్చుచేయాలని ఆదేశించినప్పుడు వారు ఇంటిలో ఉన్న సంపద నంతయును తీసుకవచ్చారు. ఇంటిలో ఏమి వదిలి వచ్చావు? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకోగా, వారు రజి అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) నామమును వదలి వచ్చాను అని సమాధానం ఇచ్చారు. మక్కాకు నాయకులైనా దుప్పటిని కప్పుకుని ఉండేవారు. పేదవారి వలే వస్త్రాలను ధరించేవారు. ఒక విధముగా చెప్పదలచినచో వారు దైవ మార్గంలో సర్వస్వాన్ని అర్పించారు. వారిని గూర్చి ఖడ్గాల క్రింద స్వర్గం ఉన్నదని లిఖించబడింది. ” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 43, ఎడిషన్ 1984) అనగా ఖడ్గాల క్రింద స్వర్గం ఉన్నది.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ అనుచరుల పరిస్థితులను చూడండి! పరీక్షల సమయం వచ్చినప్పుడు వారి వద్ద ఉన్న వాటిని అల్లాహ్ మార్గంలో సమర్పించారు. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి మొదటి నుండి దుప్పటి కప్పుకొని తిరిగేవారు. ఆ దుప్పటికి బదులుగా అల్లాహ్ తాలా వారికి ఏమి ఇచ్చాడో చూడండి!. ” అనగా ఒక దుప్పటి తప్ప మిగిలినవన్ని తీసుకవచ్చారు. దుప్పటిని పై నుండి కప్పుకున్నారు. అల్లాహ్ తాలా అందుకు ఎలాంటి ప్రతిఫలమును ఇచ్చాడు?. “ మొదటి ఖలీఫాగా వారే ఎన్నుకోబడ్డారు. ” మరల ఇలా తెలిపారు. “ మొత్తానికి అసలైన ప్రత్యేకత ఏమిటనగా,” అనగా అన్నిటి కంటే మొదట పనికి వచ్చేది. “ మంచిని మరియు ఆధ్యాత్మిక మాధుర్యాన్ని ఆస్వాదించుటకు పనికి వచ్చే ధనము అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేసిన ధనమే అవుతుంది. ” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 210–211, ఎడిషన్ 1984)

ఇన్షా అల్లాహ్ మిగిలిన ప్రస్తావన తదుపరి ప్రసంగంలో....

---

(గత సంచిక తరువాత ఉపన్యాసం) ఖుర్ఆన్ కరీమ్ నేటికి 14వందల సంవత్సరాల క్రితమే ఇవి మానవ ప్రాథమిక హక్కులు అని తెల్పి, ఇలా ప్రకటించింది;-“ఇన్నలక అల్లా తజూఅ ఫీహ వలాతఅరా వ అన్నక లా తజ్‌మఉ ఫీహ వలాతజ్‌హా” (సూరహ్ తాహా-119) అనువాదం;- ఓ మానవుడా! నిశ్చయంగా, నీవు ఇందులో ఆకలితో వుండవు మరియు వస్త్రాలు లేకుండానూ ఉండవు. మరియు నిశ్చయంగా, ఇందులో నీకు దాహమూ ఉండదు మరియు ఎండ కూడా తగలదు.

కావున హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) మరియు వారి తర్వాత నలుగురు ఖలీఫాల కాలంలోనూ ఈ బోధనల పైనే నడిచి చూపిచినారు. కానీ దురదృష్టవశాత్తు ముసల్మాను ప్రభుత్వ పాలకుల్లో మానవ విలువల స్థానంలో స్వార్థం, స్వాలాభాపేక్ష పెరిగిపోవడం వల్ల అక్కడి ప్రజలు కూడా మానవ ప్రాథమిక అవసరాల నుండి దూరమవుతూ వస్తున్నారు. నేడు సామాన్య ప్రజలు మరియు ప్రభుత్వ పాలకులు పరస్పరం అంతర్యుద్ధానికి పాల్పడుతున్నారు.

మరో వైపు అభివృద్ధి చెందిన దేశాలు ఈ మానవ అవసరాలను తీర్చేందు కొరకు అనేక ప్రణాళికలను రచించినాయి. పెట్టుబడిదారీ విధానానికి పోటీగా సామ్యవాద వ్యవస్థ పుట్టుకొచ్చింది. అయినప్పటికీ ధనిక, పేదల మధ్య సమానత్వాన్ని సాధించేందు కై చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. ధనవంతులు, ఇంకా ధనవంతులవుతున్నారు. మరియు నిరు పేదలు, ఇంకా నిరుపేదలవుతున్నారు. అందువల్ల మనిషికి, మనిషే శత్రువుగా మారుతున్నాడు.

కావున ప్రతి మనిషి యొక్క ప్రాథమిక అవసరాలను గుర్తించి, వాటిని పూర్తిచేసే ఏర్పాట్లు చేయనంత వరకు మానవ విలువలను స్థాపించలేము. మరియు మనిషి సుఖ:,సంతోషలతోనూ జీవితాన్ని గడపలేడు.

ఇది సాధ్యం కావాలంటే ఇస్లాం ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తూ, హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) బోధనలు, ఆచరణ పై నడుచుకోవాలి.

ఇందులో మొదటి సిద్దాంతమే, సంపద పంపకానికి, వినియోగం కొరకు సరైన ఏర్పాట్లు జరగాలి. అందుకై ఆడ,మగ కుటుంబం యొక్క ప్రతి వ్యక్తిని వారసత్వ సంపదలో భాగస్వామిని చేసింది. ఈ విధమైన పంపకం వల్ల సంపద కొందరి చేతుల్లోనే బంధీ కాదు.

రెండవ సిద్దాంతం ప్రకారం సంపద పంపకం సరిగ్గా జరగాలంటే.. ఆస్థులను కూడబెట్టకూడదని తెల్పుతూ, అల్లాహ్ తఅలా ఇలా ఆజ్ఞాపించినాడు! అనువాదము;- మరియు ఎవరైతే వెండి, బంగారాన్ని కూడ బెట్టి, దానిని అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టరో వారికి బాధాకరమైన శిక్ష గలదనే వార్తను వినిపించు. మరియు ప్రళయ దినం నాడు ఆ బంగారాన్నే, నరకాగ్నిలో కాల్చి దానితో వారి నుదురుల మీద వాతలు వేయబడతాయి. (సూరహ్ తౌబ్హా; 34,35)

మూడవ సిధ్ధాంతం వడ్డీ నిషేదానికి సంబంధించిది- ఎందుకంటే, డబ్బుతో, డబ్బు సంపాధించండం జరుగుతుంది. దీంతో కష్ట పడకుండానే ధనవంతులు మరింత ధనవంతులౌతున్నారు. కావున వడ్డీ మానవాళికి శాపంగా మారింది. ఒక వేళ ప్రపంచం సు:ఖ,శాంతులతో జీవించాలంటే, సంపదను కొద్ది మంది చేతుల్లోనే ప్రోగు కాకుండా ఆపాలంటే, వడ్డీని ప్రపంచం నుండి పారద్రోలడమే ఏకైక మార్గము.

నాల్గవ సిధ్ధాంతం ఏమిటంటే- ఇస్లాం, మానవాళి పట్ల నిజమైన సానుభూతి, దయాగుణాన్ని పెంపొందించాలని బోధిస్తున్నది, అల్లాహ్ తఅలా ఇలా తెల్పినాడు;- “హువల్లజీ ఖలక లకుమ్ మా ఫిల్‌అర్జి జమీఅన్” (అల్ బఖ్రాహ్; 30) అనువాదం;- ఆయనే భూమిలోనున్న సమస్తాన్నీ మీ కొరకు సృష్టించినాడు. అంటే, ఈ ప్రపంచంలో ఉన్నదంతా సమస్త మానవాళి ఉమ్మడి ఆస్థి అన్న మాట. అల్లాహ్ తఅలా ఎవరినైనా తెలివి,తేటలు మరియు కష్టం వల్ల ధనవంతుణ్ణి చేస్తే, వారు తమ అధిక సంపదలో తక్కువ నైపుణ్యం గల వారికి కూడా భాగము ఉన్నదని గుర్తుంచుకోవాలి. ఇందు కొరకే ఇస్లాం జకాత్‌ను ఏర్పాటు చేసింది, అందుకై ఒక నిర్ణీత భాగాన్ని ఏర్పాటు చేసింది. మరియు ఎక్కడా వినియోగించని ధనం పై కూడా జకాత్ విధించింది. అంతేగాదు అవసరానికి మించిన ఆభరణాలపై కూడా జకాత్ విధించింది. ఈ విధంగా అర్హులైన మానవాళి అవసరాలను తీర్చే అవకాశాన్ని ఏర్పర్చింది.

గౌరవ శ్రోతలారా! నేడు మానవాళికి పొంచి ఉన్న మరో ముప్పు, జాతి, వర్గ,వర్ణ మరియు రూప వైశమ్యాలు మానవుల్లో' మానవత్వాన్ని దిగజార్చి హత్యలకు దారితీస్తున్నాయి. మానవ ఉగ్రవాదం, ఆత్మాహుతి దాడులేగాక, అత్యంత భయంకరమైన ఆయుధాలు మరియు భయ,భ్రాంతులకు గురిచేయు దాడుల వల్ల వృద్ధులు, స్త్రీలు, పిల్లలు మరియు అమాయకులును చంపుతున్న సంఘటణలను మనం నిత్యం వింటూ,చూస్తూనే ఉన్నాము. అటువంటి హత్యలను సర్వ మానవాళి హత్యలతో సమానమని తెల్పుతూ, ఖుర్ఆన్ కరీమ్ ఇలా ప్రకటించింది;- “మన్ ఖతల నఫ్‌సన్ బిఘైరి నఫ్‌సిన్ ఔ ఫసాదిన్ ఫిల్‌అర్జి ఫకఅన్నమా ఖతలన్నాస జమీఅన్ వ మన్ అహ్‌యాహా ఫకఅన్నమా అహ్‌యాన్నాస జమీఅన్” (సూరహ్ అల్ మాయిదాహ్; 33)

అనువాదం;- ఎవడైనా ఒక వ్యక్తిని (అన్యాయంగా) చంపితే, అతడు సమస్త మానవజాతిని చంపినట్లే. మరియు ఎవడైనా ఒక మానవుని ప్రాణాన్ని కాపాడితే, అతడు సర్వ మానవజాతి ప్రాణాలను కాపాడినట్లే. కావున ముస్లిం ఉగ్రవాదమైనా, ముస్లిమేతర ఉగ్రవాదమైనా లేదా అభివృద్ధి చెందిన దేశాల మారణాయుధాల సరఫరా కారులైనా, లేదా ఆ మారణాయుధాలను కొనుక్కొని వినియోగించే అభివృద్ధి చెందుతున్న దేశలైనా, ఈ మానవ మహోపకారి యొక్క సిద్ధాంతాల పై నడవకపోతే ఎల్లప్పుడు మానవాళికి అపాయం పొంచే ఉంటుంది.

(తదుపరి సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz